
ఆంధ్రజ్యోతి
20
www.andhrajyothy.com
నిజామాబాద్
ANDHRAJYOTHY
ఆదివారం 13 ఆగస్టు 2017





పర్యాటకులు లేక అలీసాగర్‌లో బోసిపోతున్న బోటింగ్

- నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో అపూర్వ చారిత్రక సంపద
- పర్యాటక కేంద్రాలు, దేవాలయాలను పట్టించుకోని ప్రభుత్వం
- అభివృద్ధి చేస్తే జిల్లాకు పర్యాటక శోభ
- భవిష్యత్తు తరాలకూ ఉపయోగం
- రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని పర్యాటకుల వేడుకోలు

ఆదివారం ప్రత్యేకం

పర్యాటకంపై పట్టింపేది?

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో అద్భుతమైన చారిత్రక సంపద ఉన్నా.. పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. పర్యాటక రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో ఉభయ జిల్లాల్లోని పురాతన దేవాలయాలు, కట్టడాలు, కోటలు క్రమంగా శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. చారిత్రక ఆనవాళ్లను కోల్పోతున్నాయి. సీఎం కేసీఆర్ సహా మంత్రులంతా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని ప్రకటనల మీద ప్రకటనలు చేసినా.. క్షేత్రస్థాయిలో మాత్రం అమలుకు నోచుకోవడం లేదు. ఇకనైనా ఇచ్చిన హామీలకు నేతలు కట్టుబడి పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయాలని ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.



ఆదరణ కోల్పోతున్న అశోక్ సాగర్..



శిథిలావస్థకు చేరిన బోధన్‌లోని 100 స్తంభాల గుడి



సిద్ధుల గుట్టపై నవనాథులు ఇలా..

సెంటర్ స్ప్రెడ్‌లో..

అడుగడుగునా అడ్డగింత!

- జేఏసీ అమరుల స్ఫూర్తి యాత్రను అడ్డుకున్న పోలీసులు
- జిల్లా వ్యాప్తంగా 144, 151 సెక్షన్ల విధింపు
- జేఏసీ సమావేశాలకు అనుమతి నిరాకరణ
- వామపక్ష, కాంగ్రెస్, జేఏసీ నేతల ఆధ్వర్యంలో ఆందోళన
- ఎక్కడికక్కడ నేతల అరెస్టు.. కామారెడ్డి బంద్ విజయవంతం

7



జిల్లా కేంద్రంలో జేఏసీ జిల్లా కన్వీనర్ గోపాల్‌శర్మను అరెస్టు చేస్తున్న పోలీసులు



కవులు తెలంగాణ చరిత్రను చాటాలి

- తెలంగాణ చరిత్రను నేటి యువతకు తెలియజేయడానికే కవి సమ్మేళనాలు
- తెలంగాణ యాసను కాపాడుకోవాలి
- కవి సమ్మేళనంలో ఎంపీ కవిత

20

ఇక పేదింటా.. విద్యుత్ వెలుగులు

- ఇకపై విద్యుత్ కనెక్షన్ ఎంతో చౌక
- దీన్ దయాళ్ పథకంతో పేదలకు చేయూత
- కేవలం రూ.125కే విద్యుత్ కనెక్షన్
- నూతన కాలనీలకు తీరనున్న సమస్య

ఇకపై పేదల ఇళ్లల్లోనూ విద్యుత్ వెలుగులు విరజిమ్మనున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీన్ దయాళ్ పథకంలో రూ.125కే నిరు పేదలకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు నిర్ణయించింది. దీంతో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి ప్రయోజనం చేకూరనుంది.



2లో

ఇంటర్వ్యూ I.N.T.E.R.V.I.E.W

తట్టు, రూబెల్లా టీకాలపై వదంతులు నమ్మొద్దు

●విద్య, డిప్యూటీ డీఎంహెచ్‌వో, రుద్రూరు



9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలందరికీ తప్పనిసరిగా తట్టు, రూబెల్లా టీకాలు వేయించాలి. ఆగష్టు 17 నుంచి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీల్లో ఈ టీకాలు వేస్తారు. రూబెల్లా టీకాలపై ఎలాంటి వదంతులు నమ్మొద్దు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మి మోసపోవద్దు. మన దేశంలో తట్టు, రూబెల్లా వ్యాధితో పుట్టిన ముగ్గురిలో ఒకరు మృత్యువాత పడుతున్నారు. వ్యాధి నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ టీకాలను ఉచితంగా అందిస్తున్నాయి. ప్రతి చిన్నారికి రూబెల్లా వ్యాక్సిన్ వేయించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో విద్య 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి: రూబెల్లా టీకాలు ఎప్పటి నుంచి వేస్తారు? రూబెల్లా టీకాలు వేయించడం వల్ల ప్రజయోనాలు ఏంటీ?

డిప్యూటీ డీఎంహెచ్‌వో: ప్రాణాంతకరమైన మిజిల్స్, రూబెల్లా వ్యాధులను రెండింటిని నివారించడానికి ఒకే వ్యాక్సిన్‌ను రూపొందించారు. దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో పిల్లలకు దీనిని వేయనున్నారు. 9నెలల నుండి 15సంవత్సరాల లోపు పిల్లలకు టీకాలు వేయించుకోవాలి. పిల్లలకే ఇది వరకే మిజిల్స్, రూబెల్లా టీకాలను విడిగా వేయించిన ప్రస్తుతం మిజిల్స్, రూబెల్లా టీకాలు వేయించుకోవాల్సిందే.

ఆంధ్రజ్యోతి: రూబెల్లా వ్యాక్సిన్ ఎక్కడ వేస్తారు?

డిప్యూటీ డీఎంహెచ్‌వో: తట్టు, రూబెల్లా వ్యాక్సిన్ గ్రామీణ ప్రాంతాలల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, కమ్యూనిటీ భవనాలలో రూబెల్లా, తట్టు టీకాలు వేస్తారు. ఈ టీకాలను 17వ తేదీ నుంచి ప్రారంభవుతోంది.

ఆంధ్రజ్యోతి: తట్టు, రూబెల్లా టీకాలు వేయించకపోతే కలిగే అనర్థాలు ఏమిటీ?

డిప్యూటీ డీఎంహెచ్‌వో: తట్టు, రూబెల్లా ఒక ప్రాణాంతకవ్యాధి దీని కారణంగా చిన్నారులకు నియోనియా, విరేచనాలు, మెదడు వ్యాపు వ్యాధులకు గురై పిల్లలకు ప్రాణపాయం ఏర్పడుతుంది. దగ్గడం, తుమ్మడం వల్ల ఒకరి నుంచి మరొక్కరికి ఈ వ్యాధి సంక్రమిస్తుంది.

ఆంధ్రజ్యోతి: గర్భిణులకు రూబెల్లా వ్యాధి సోకితే ఎలాంటి నష్టాలు ఉంటాయి? పుట్టబోయే బిడ్డ ఎలా పుడుతుంది?

డిప్యూటీ డీఎంహెచ్‌వో: గర్భిణులకు రూబెల్లా ఈ వ్యాధి సోకితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. దీంతో పుట్టబోయే బిడ్డకు కంటిలోపాలు, వినికిడి లోపం, మెదడు, గుండె సంబంధిత లోపాలు కలుగుతాయి. కొన్ని సందర్భాల్లో గర్భస్రవంతో మృతశిశువు జన్మించడం జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి: తట్టు, రూబెల్లా వ్యాధి వల్ల ప్రపంచవ్యాప్తంగా సంవత్సరానికి ఎంతమంది చనిపోతున్నారు?

డిప్యూటీ డీఎంహెచ్‌వో: ప్రపంచవ్యాప్తంగా తట్టు, రూబెల్లా వ్యాధితో పుట్టిన ముగ్గురిలో ఒకరు భారతదేశానికి చెందిన వారు ఈ వ్యాధి సోకి మృత్యువాత పడుతున్నారు. వ్యాధి నిర్మూలన 2020 వరకు నివారించేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఈ టీకాలను ఉచితంగా చిన్నారులకు వేయడం జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి: తట్టు, రూబెల్లా వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారా?

డిప్యూటీ డీఎంహెచ్‌వో: ఇప్పటికే అన్ని గ్రామాల్లో అన్ని వర్గాల మతపెద్దలతో పాఠశాలలు, కమ్యూనిటీ భవనాలు సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి రూబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన కల్పి స్తున్నాం. ప్రతి చిన్నారికి తట్టు, రూబెల్లా టీకాలను వేయించాలి.

ఆంధ్రజ్యోతి: రూబెల్లా టీకాలు వేసిన చిన్నారులకు పెళ్లి అనంతరం రెండవ సంతానం కలగదని వదంతులు వస్తున్నాయి? నిజమేనా?

డిప్యూటీ డీఎంహెచ్‌వో: అలాంటిదేమి లేదు. ప్రతి చిన్నారికి రూబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మి మోసపోవద్దు. -రుద్రూరు

ఇక పేదింటా విద్యుత్ వెలుగులు

● కేవలం రూ.125కే విద్యుత్ మీటర్


● పేద ప్రజలకు మరింత చేయూత



బోధన్‌టౌన్: ఒక్కప్పుడు గృహ విద్యుత్ కనెక్షన్ పొందాలంటే నానా అవస్థలు పడేవారు. విద్యుత్ కార్యాలయాలు, సబ్‌స్టేషన్ల చుట్టూ ఎంత తిరిగిన కొత్త విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు తిప్పలు పెట్టేవారు. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. విద్యుత్‌శాఖ అధికారులు దిగి వచ్చారు. చెప్పులు అరిగెలా కార్యాలయాల చుట్టూ తిరుగాల్సిన అవసరం లేకుండానే సులువుగా విద్యుత్ కనెక్షన్‌ను పొందే అవకాశాన్ని ప్రజల వద్దకు తీసుకవచ్చారు. దాదాపు 90శాతం మేర ప్రతి గృహనికి విద్యుత్ కనెక్షన్లు, కొత్త డిజిటల్ మీటర్లు ఉన్నాయి. కాగా కొంత మంది దారి ద్రరేఖకు దిగువగా ఉన్న పేదవారికి విద్యుత్ కాంతులు ఇంకా వెళ్లడం లేదు. అలాంటి వారి కోసం విద్యుత్ శాఖ అతి చౌక ధరకు నూతన కనెక్షన్‌ను ఇచ్చేందుకు సన్నాహాలు మొదలు పెట్టింది. గతంలో వేల రూపాయలు ఖర్చు చేసి కొత్త విద్యుత్ కనెక్షన్ కోసం వినియోగదారులు పడరాని పాట్లు పడ్డారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం దీన్‌దయాళ్ పథకం కింద కేవలం రూ.125లు చెల్లించి దరఖాస్తు చేసుకుంటే చాలు మరుసటి రోజు విద్యుత్‌శాఖ లైన్‌మెన్ ఇంటి ముందు వాలిపోతాడు. వెంటనే విద్యుత్ కనెక్షన్ ఇచ్చి ఇంట్లో విద్యుత్ కాంతులను వెలిగేలా సహకరిస్తారు.

రూ.125లు.. ప్రయోజనాలెన్నో..

కొత్త గృహ విద్యుత్‌కనెక్షన్ పొందాలంటే కేవలం రూ.125లు మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఇలా చెల్లించిన తర్వాత ఒక డిజిటల్ మీ టరు, కెబుల్‌వైరు, 9వాల్టా ఎల్‌ఈడీ బల్బును అంద జేస్తారు. అంటే రూ.125లు చెల్లిస్తే ప్రభుత్వమే వేల రూపాయల ఖర్చు చేస్తే విలువైన వస్తువులను అందజేస్తుంది. ఒక్కప్పుడు వేల రూపాయలు చెల్లిస్తే గృహ విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు అధికారులు కార్యాలయాల చుట్టూ తిప్పేవారు. ఇప్పుడు కేవలం రూ.125 లు చెల్లిస్తే చాలు మిగతా పనులన్నీ మేమే చేస్తామంటూ అధికారులు ప్రచారాలతో అదరగొడుతున్నారు. పెద్దపెద్ద భవనాలే కాదు గుడిసెలలో సైతం విద్యుత్ కాంతులు వెలిగేలా చౌక ధరలకు విద్యుత్ కనెక్షన్ ఇస్తామని ప్రచారంతో ప్రజల్లోకి విద్యుత్‌శాఖ అధికారులు వెళ్తున్నారు.



విద్యుత్‌శాఖ అధికారులు ప్రచారం కోసం ఏర్పాటు చేసిన ప్లెక్సీ

ప్రతీ పేదింట విద్యుత్‌కాంతులు..

జిల్లాలో ఎంతోమంది ఇంకా కిరోసిన్ దీపం వెలుగుతోనే కాలం వెల్లదీస్తున్నారంటే నమ్మబుద్ది కాదు. ఇది అక్షరాల నిజం. ఇంకా విద్యుత్ కనెక్షన్లు లేని ఇళ్లు వందల్లో ఉన్నాయని విద్యుత్ శాఖ అధికారులే అంచనాలు వేశారు. ప్రతి ఇంటికి విద్యుత్‌కాంతులను ప్రసాదించాలన్న సంకల్పంతో తక్కువ ధరకే విద్యుత్ కనెక్షన్లు ఇచ్చేందుకు విద్యుత్ శాఖ ముందుకు వచ్చింది.

నూతన కాలనీలకు తీరనున్న సమస్య..

నగరాలు, పట్టణాలు, పల్లెల్లో నూతన కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయక విద్యుత్ వెలుగులు లేక అందకారంలో ఎన్ని కాలనీలు కొట్టుమిట్టాడుతున్నాయి. కానీ ఇక అందకారాన్ని విద్యుత్‌శాఖ అధికారులు దూరం చేయ నున్నారు. ప్రతి వినియోగదారుడు కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోగానే విద్యుత్ కనెక్షన్ ఇచ్చేం దుకు అధికారులు సమయాత్తమ వుతున్నారు. అంటే ఈ నేపథ్యంలో ఇక నూతన కాలనీలలో సైతం కరెంటు సమస్య శాశ్వతంగా తీరనుంది.

రెండు గదులు ఉన్న వారికే ఈ పథకం వర్తిస్తుంది..

ప్రభుత్వం దీన్‌దయాళ్ పథకం కింద రెండు గదులు ఉన్న ఇంటికి రూ.125లకు కొత్త గృహ విద్యుత్ కనెక్షన్ ఇస్తుంది. వినియోగదారులు దరఖాస్తు చేసుకున్న రెండురోజుల్లో కొత్త కనెక్షన్ ఇస్తారు. రూ.125లు చెల్లిస్తే కొత్త డిజిటల్ మీటరుతో పాటు కెబుల్, ఎల్‌ఈడీ బల్బు సైతం అందిస్తారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

-ప్రభాకర్, ట్రాన్స్‌కో ఏఈ..

ఆధ్యాత్మికం

గోదావరి తీరాన కొలువైన గౌతమేశ్వరుడు



గోదావరి తీరాన ఉన్న గౌతమేశ్వరాలయం

నవీపేట మండలంలోని బినోల లోని గోదావరి తీరాన ఉన్న శ్రీ గౌతమేశ్వర స్వామి భక్తుల కొంగుబంగారం విరాజిల్లు తున్నాడు. ఈ ఆలయంలోని శివ లింగాన్ని గౌతమ మహర్షి ప్రతిష్ఠించడం వల్ల గౌతమేశ్వర దేవాలయంగా ప్రసిద్ధి చెందింది. గోదావరి నది ఒడ్డున రమణీయమైన ప్రకృతి పంట పొలాల మధ్యన ఈ ఆలయం విరాజిల్లుతుంది. తూర్పు దిశగా ప్రవహించే గోదావరి నది ఈ ఆలయం వరకు రాగానే ఉత్తర ముఖంగా ప్రవహించడం వల్ల ఈ ప్రాంతం ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రతి శుక్రవారం గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించి తెప్పలు విడిచి భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం గోదావరి తీరాన ఉన్న గౌతమేశ్వరాలయంలో శివలింగం, నందిశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. -నవీపేట

Leader Voice

లీడర్ వాయిస్

రైతుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తోంది

●గంగాప్రసాద్ అప్పా, సామాజిక సేవా కార్యకర్త, బోధన్



రాష్ట్ర టీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తుంది. ఈ ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు సమృద్దిగా కురియకపోవడంతో రైతులు వేసిన వరి పంటలు ఎండిపోతున్నాయి. వర్షాలు మురిపించి రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రభుత్వం స్పందించి సింగూరు జలాలను నిజాంసాగర్ ప్రాజెక్టుకు విడుదల చేసి జిల్లా రైతాంగాన్ని ఆదుకునేలా చర్యలు చేపట్టాలి. రైతుల పంటలు నష్టపోతే ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలి.

-బోధన్ టౌన్

జాతీయ అవార్డు గ్రహీత దిల్ రాజుకు నేడు సన్మానం


విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ, మేయర్

ఖిల్లా: తెలుగు ఖ్యాతిని జాతీయ స్థాయికి తీసుకువెళ్లి, గుర్తింపు పొందిన ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, శిరీష్‌రెడ్డిని ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు కలెక్టరేట్ మైదానంలో సన్మానించనున్నట్లు మేయర్ ఆకుల సుజాత, ఎమ్మెల్సీ రాజేశ్వర్ తెలిపారు. స్థానికంగా శనివారం విలేకరులతో మాట్లాడుతూ, తెలుగు సంప్రదాయాన్ని అతి దగ్గరగా చూపి, తెలుగువారితోపాటు ఇతర రాష్ట్రాల ప్రేక్షకుల మన్ననలు పొందిన శతమానంభవతి చిత్రాన్ని నిర్మించినందున ఈయనను అభినందిస్తున్నట్లు చెప్పారు. దిల్‌రాజు జిల్లా వాస్తవ్యుడు కావడం గర్వకారణమని వారీ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు అందుకోవడంతోపాటు, తెలంగాణ యాసలో కామారెడ్డి జిల్లా బాన్సువాడ, నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సిర్నాపల్లిలో ఫిదా చిత్ర షూటింగ్ జరిపి, జిల్లా పేరును ఇనుమడింపచేశారన్నారు. ఫిదా చిత్రం ఘన విజయం సాధించడంతో ఆ చిత్ర యూనిట్ సభ్యులు సైతం హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అలాగే వ్యవసాయ మార్కెట్ కమిటీలో నామ్ విధానం అమలుచేసి ప్రధాని నరేంద్రమోదీ చేతులమీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్ డాక్టర్ యోగితారాణాను ఆదివారం సన్మానించనున్నట్లు మేయర్ ఆకుల సుజాత తెలిపారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, న్యాయవాది రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు ఎనుగందుల మురళి, ఖుద్దూస్, పురుషోత్తం, లత, భక్తవత్సలం, అగర్వాల్, సతీష్‌షా, దిగంబర్‌పవార్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు కందకుర్తిలో మెగా ఉచిత వైద్యశిబిరం

● తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతి

రెంజల్: మండలంలోని కందకుర్తిలో ఆదివారం మెగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతి తెలిపారు. స్థానికంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ముఖ్యంగా బీడీ కార్మికులను దృష్టిలో పెట్టుకుని క్యాన్సర్ వ్యాధి శిబిరం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. సుమారు 8వేల మంది మహిళలు పేర్లను నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ కవిత వస్తున్నట్లు తెలిపారు. కేర్, అపోలో, సన్‌షైన్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో 40 మంది ప్రత్యేక నిపుణులు వైద్యపరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఎంపీ కవిత దత్తత తీసుకున్న గ్రామం కావడంతో కందకుర్తిలో వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేశామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు అఖిల్, సర్పంచ్ కలీం బేగ్, బోధన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధనుంజయ, ఎకార్‌పాషా, గౌస్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిళ్లను ఢీకొన్న కారు

● ఐదుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలు

నవీపేట: నవీపేట పోలీసు స్టేషన్ పరిధి జగ్గారావుఫారం సమీపంలో శనివారం సాయంత్రం కారు రెండు మోటార్ సైకిళ్లను ఢీకొన్న ఘటనలో ఐదుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదానికి సంబంధించి ఎస్ఐ రవీందర్‌నాయక్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నవీపేట వైపు నుంచి జానకంపేట వైపు వెళ్తున్న కారు ముందు టైరు పేలిపోవడంతో కుడివైపునకు దూసుకుపోయింది. దీంతో జానకంపేట వైపు నుంచి నవీపేట వైపు వెళ్తున్న రెండు మోటార్ సైకిళ్లను ఢీకొనడంతో మోటార్ సైకిళ్ల పైనున్న మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా, ఉమ్రి తాలూకా తానూర్‌కు చెందిన జలేందర్, వైభవ్, నిర్మల్ జిల్లా ముథోల్‌కు చెందిన బాలాజీ గుండేవార్‌లతోపాటు కారు నడుపుతున్న వ్యక్తికి కూడా గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108లో బాధితులను జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. కారులో ఒకే కుటుంబసభ్యులు బాసర నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్నట్లు తెలిసింది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నామని ఎస్ఐ రవీందర్‌నాయక్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి


మృతిచెందిన పహాద్

ఖిల్లా: నగరంలోని ఖిల్లా రోడ్డులో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పహాద్ (6) అనే బాలుడు మృతి చెందాడు. పహాద్ ఇంటిముందు ఆడుకుంటుండగా రోడ్డుపై అతివేగంగా వెళ్తున్న ద్విచక్రవారం ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. బాధితుల ఫిర్యాదు మేరకు ఐదోటౌన్ ఎస్ఐ ఉపేందర్‌రెడ్డి కేసు నమోదు చేశారు. వాహనం నడుపుతున్నది కూడా మైనర్ బాలుడే కావడం గమనార్హం.

జీఎస్టీపై 16న సెమినార్

నిజామాబాద్ అర్బన్: గతంలో ఉన్న ప్రత్యక్ష, పరోక్ష పన్నుల విధానాన్ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న జీఎస్టీ విధానంపై ఎంప్లాయీస్ స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో ఈ నెల 16న జిల్లా కేంద్రంలోని శివాజీనగర్ బాలికల ఐటీఐలో సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఎంప్లాయీస్ స్టడీ సర్కిల్ జిల్లా కన్వీనర్ రామ్మోహన్‌రావు తెలిపారు. జీఎస్టీ ఎవరి కోసం? అనే అంశంపై సాయంత్రం 5గంటల నుంచి 8 గంటల వరకు సెమినార్ నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా సీనియర్ పాత్రికేయుడు వీరయ్య హాజరవుతారన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

హలో..హలో..

ఆర్మూర్ పట్టణ అధికారుల ఫోన్ నెంబర్లు

కమిషనర్	9849904276	ఆర్వో	9849981964	ఏసీపీ	9440795404
మేనేజర్	9849981643	టీపీబీవో	9849370736	ఎస్‌హెచ్‌వో	9440795411
డీఈఈ	9849371147	ఏటీవో	8099867771	ఎస్సై	9440795434
ఎంఏఈ	9849981642	ఎస్‌టీవో	9866809387	ఎంపీడీవో	9849900107
టీపీవో	9849981642	సబ్ రిజిస్ట్రార్	9849031470	ఎంఈవో	9440899033

ఇంటర్వ్యూ

ఉపాధి కోసం శిక్షణా తరగతుల నిర్వహణ



ఉదయశ్రీ, పీఆర్‌పీ, ఆర్మూర్

ఆంధ్రజ్యోతి:పట్టణంలో ఎన్ని మహిళా సంఘాలు ఉన్నాయి ?

పీఆర్‌పీ: పట్టణంలోని 23 వార్డులలో 789 మహిళా సంఘాలు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి:బ్యాంక్ లింకేజీ కింద ఎన్ని సంఘాలకు రుణాలు అందజేశారు ?

పీఆర్‌పీ: గత సంవత్సరానికి గాను 94 సంఘాలకుగాను రూ.3కోట్ల 35 లక్షలు రుణాలు అందజేశాం.

ఆంధ్రజ్యోతి: స్త్రీ నిధి పథకం కింద ఎంత మంది సభ్యులు ఉన్నారు. ఎన్ని రుణాలు ఇచ్చారు. ?

పీఆర్‌పీ: స్త్రీనిధి పథకం కింద 25 సమాఖ్య సంఘాలు ఉన్నాయి. ఈఏడాది ఇప్పటి వరకు ఏరుణాలు అందజేయలేదు.

ఆంధ్రజ్యోతి: రుణాల రికవరీ ఎలా ఉంది ?

పీఆర్‌పీ: రుణాల రికవరీలో 96 శాతం వరకు పూర్తయ్యింది.

ఆంధ్రజ్యోతి: ఉపాధి కోసం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారా ?

పీఆర్‌పీ:గత నెలలో జ్యూట్ బ్యాగ్‌లో 35 మందికి శిక్షణ ఇచ్చాం.

ఆంధ్రజ్యోతి:కలెక్టర్ ఆదేశాల మేరకు కుర్మ యాదవుల కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

పీఆర్‌పీ:పట్టణంలో తిరిగి కుర్మ యాదవుల కుటుంబాలను గుర్తించాం. వారికి ప్రభుత్వం అందజేసిన పథకాలు అందజేశాం.

- ఆర్మూర్ అర్బన్

నాలుగో వార్డులో డ్రైనేజీ అస్తవ్యస్తం

జర దేఖో!!



డ్రైనేజీ లేక నిలిచిపోయిన మురుగునీరు



తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసి మ్యాన్‌హోల్ చాంబర్

- మ్యాన్‌హోల్ నుంచి పైకి వస్తున్న మురికి నీరు
- తాగునీటిలో మురుగునీరు కలుషితం
- పట్టించుకోని అధికారులు

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ పట్టణంలోని నాలుగో వార్డు పరిధిలోని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. దీంతో పాటు మిషన్ భగీరథ పనులు నాణ్యత లోపంతో మ్యాన్ హోల్ చాంబర్‌పైకప్పులో మురుగునీరు చేరుతోంది. మురుగు నీరు పైకప్పు గుండా రోడ్డు మీద ప్రవహించడంతో వాహనదారులు పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు బురదమయంగా మారి అస్తవ్యస్తంగా మారింది. ఈమార్గంలో విద్యాసంస్థలు, ఆసుపత్రులు అధికంగా ఉన్నాయి. ఈ మార్గంగుండా పెర్కిట్, హౌసింగ్‌బోర్డు కాలనీకి పెద్దఎత్తున్న రాకపోకలు సాగిస్తుంటారు. ఆర్మూర్ పట్టణానికి తాగునీరందించేందుకు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న తాగునీటి పథకం పనుల లోపంతో తాగునీరు సైతం కలుషితమవుతోంది. ప్రస్తుతం తాగునీటి పనులు ట్రయల్‌రన్ జరుగుతున్నాయి. తాగునీటిలో మురుగనీరు కలుషితమవ్వడంతో పట్టణ ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. తాగునీటి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన మ్యాన్‌హోల్ పైకప్పు నుంచి మురుగు నీరు, వర్షం నీరు చేర కుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అధి కారులు అవేమి పట్టకుండా ఉంటున్నారు. మురుగు కాలువలు నిర్మించాలని, మ్యాన్‌హోల్ చాంబర్‌లో వర్షపు నీరు చేరకుండా ఉండేందుకు పై కప్పులు నాణ్యతతో నిర్మించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

మిషన్ భగీరథ పనులతో నాణ్యత లోపిస్తోంది..



నాలుగో వార్డు పరిధిలో తాగునీటి పథకంలో భాగంగా నిర్మించిన మ్యాన్‌హోల్ చాంబర్‌లు నాణ్యతతో నిర్మించడం లేదు. మ్యాన్‌హోల్ పైన నిర్మించాల్సిన చాంబర్‌లు నాణ్యత లోపించాయి. ప్రక్కనే ఉన్న మురుగునీరు, చాంబర్‌లోకి చేరి మురుగునీటితో నిండిపోయింది. వెంటనే అధికారులు స్పందించి చాంబర్‌ల ప్రక్కన మురుగు కాలువలు నిర్మించాలి. అలాగే చాంబర్‌లో మురుగునీరు వెల్లకుండా చర్యలు తీసుకోవాలి.

- జీవీ నర్సింహారెడ్డి, టీడీపీ కౌన్సిలర్

ప్రీ స్కూల్‌పై తల్లిదండ్రులకు అవగాహన

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలం మామిడిపల్లిలో శనివారం ఐసీడీసీ ఆధ్వర్యంలో ప్రీ స్కూల్ పై తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ జకీరా బేగాం మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుంచి అయిదు సంవత్సరాల వయస్సున్న చిన్నారులను ప్రీస్కూల్ లో చేర్పించాలన్నారు. అంగన్‌వాడీ పాఠశాలలతో పాటు ప్రీ స్కూల్ కు వచ్చే పిల్లలకు ఆటపాటలతో ప్లష్ కార్డులను విద్యను బోధిస్తారన్నారు. వీరు ఉదయం 9 గంటలనుంచి 4 గంటల వరకు పాఠశాల నిర్వహిస్తారని చిన్నారులకు 11 గంటలకు కోడిగుడ్డు, మధ్యాహ్నం 12.30 గంటలకు భోజనం, 3.30 గంటలకు స్నాక్స్ అందజేస్తారని ఆమె తెలిపారు. తల్లిదండ్రులకు తమ చిన్నారులను ప్రీ స్కూల్‌లో చేర్పించాలని సూపర్ వైజర్ జకీరా బేగాం కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సంగీత, రజని, శైలజ, పద్మ, గోదావరి, జగదాంబ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జకీరాబేగాం

'క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలి'



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆలూరు గంగారెడ్డి

ఆర్మూర్ అర్బన్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆలూరు గంగారెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని మినీ స్టేడియంలో దీన్‌దయాల్ ఉపాధ్యాయ శతాబ్ది జన్మదిన ఉత్సవాలలో భాగంగా బీజేవైఎం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన నియోజక వర్గ స్థాయి కబడ్డీ పోటీల ప్రారంభానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ క్రీడలలో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలిగిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తోందన్నారు. దీన్‌దయాల్ శతాబ్ధి ఉత్సవాలలో భాగంగా నియోజక వర్గ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను, రాష్ట్రస్థాయి జాతీయ స్థాయిలో క్రీడల్లో పాల్గొంటారని అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకోని క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు పుప్పాల శివరాజ్, పోల్పంవేణు, బీజేపీ నాయకులు నూతుల శ్రీనివాస్‌రెడ్డి, ద్యాగ ఉదయ్ , ఆకుల రాజు, పుజ నరేందర్, రుయ్యాడి రాజేశ్వర్, పాలభాస్కర్, ముత్యాల మనోహర్, కలిగోట ప్రశాంత్, కోలుచంద్రశేఖర్ పాల్గొన్నారు.

'మీజిల్స్, రూబెల్లా టీకాను తప్పక వేయించాలి'



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకట్

ఆర్మూర్ అర్బన్ : అన్ని గ్రామాల్లో 15 సంవత్సరాల లోపు పిల్లలకు మీజిల్స్, రూబెల్లా టీకాలు వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ వెంకట్ అన్నారు. ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలోని యాల్ల రాములు మెమోరియల్ హాల్ లో శనివారం ఆర్మూర్ డివిజన్ ప్రైవేట్ మెడికల్ ప్రాక్టిషనర్స్ కు మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ ఆర్మూర్ డివిజన్ పీఎంఆర్ సభ్యులు గ్రామాలలో ఎంఆర్ టీకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పీఎంపీ వైద్యులకు గ్రామాలలో ప్రజలతో సన్నిహిత్యం ఎక్కువగా ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరికి మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ ఇప్పించాలని ఆయన సూచించారు. ఈ నెల 17వ తేదీ నుంచి వచ్చేనెల 17వ తేదీ వరకు నెలరోజుల పాటు ఈ టీకా వేస్తారని, తొమ్మిది సంవత్సరాల వయస్సు నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పని సరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఎంఆర్ ఆసోసియేషన్ అధ్యక్షుడు మోహన్; కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి శ్రీనివాస్‌రావు, మండల శాఖ అధ్యక్షుడు వినయ్ , కార్యదర్శి రాము, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మామిడిపల్లిలో..

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం మామిడిపల్లిలోని నలంద హైస్కూల్‌లో శనివారం దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంఆర్ వ్యాక్సిన్ పై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిలో 15 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలకు తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని హెల్త్ సూపర్‌వైజర్ శంకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాద్, కరస్పాండెంట్ సాగర్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లెన్స్ స్టోరీ

ట్రాన్స్‌ఫార్మర్‌తో పొంచి ఉన్న ప్రమాదం..



ఆర్మూర్ పట్టణంలోని ఆర్టీసీ బస్సు డిపో వెనుక గల ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు కంచెలేకపోవడంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతోందో తెలియని పరిస్థితి అనుకోని పరిస్థితిలో ట్రాన్స్ ఫార్మర్‌ను తాకితే ప్రాణాలు కోల్పోవాల్సిందే. వెంటనే ట్రాన్స్‌కో అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు కంచె ఏర్పాటు చేయాలి.

- ఆర్మూర్ అర్బన్

సీఎం దిష్టిబొమ్మ దహనం

ఆర్మూర్ అర్బన్: కామారెడ్డిలో ప్రవేశించిన స్ఫూర్తి యాత్రకు అడ్డంకులు సృష్టించడాన్ని నిరసిస్తూ అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎందరో అమరుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో అమరుల ఆశయాలు వెరవేరడం లేదన్నారు. అమరుల ఆశయసాధన కోసం స్ఫూర్తియాత్ర సాగిస్తున్న కోదండరాంను అరెస్టు చేసి విద్యార్థులను గాయపర్చడం దారుణమన్నారు. తెలంగాణ ఉద్యమంలో వ్యతిరేకంగా పనిచేసిన నాయకులు అధికార పార్టీలో చేరి దాడులు చేస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో యాత్ర చేపడుతున్న విద్యార్థులపై దాడులు చేయడం కేసీఆర్ నియంత్ర పాలనకు నిదర్శనమన్నారు. వెంటనే అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని, విద్యార్థులను గాయపర్చిన టీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కంచెట్టి గంగాధర్, కౌన్సిలర్ జీవీ నర్సింహారెడ్డి, న్యూడెమోక్రసి, జిల్లా నాయకులు బి. దేవరాం, సీపీఎం డివిజన్ కార్యదర్శి పల్లెపు వెంకటేశ్, న్యూడెమోక్రసి డివిజన్ కార్యదర్శి ముత్తెన్న, ఎస్ దాసు, సూర్యశివాజి, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుమన్, నరేందర్ , కుతాడి ఎల్లయ్య, శికారి శ్రీనివాస్, ఖాజి , రాజన్న పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న అఖిలపక్ష నాయకులు

ఆంధ్రజ్యోతి
5
ఆర్మూర్
నిజామాబాద్ । ఆదివారం 13 ఆగస్టు 2017
ఆర్మూర్ । నందిపేట । మాక్లూర్

'మరుగుదొడ్లు నిర్మించుకోని వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు కట్'

మాక్లూర్: ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్న మరుగుదొడ్ల నిర్మాణం కోసం 12 వేలు మంజూరు చేస్తున్న మరుగుదొడ్లు నిర్మించని వారు, నిర్మించి కూడా వాడని వారు గ్రామంలోని ప్రజల అనారోగ్యానికి కారణమవుతారని అట్టి వారికి అక్టోబర్ 02 నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిలిపివేస్తామని ఎంపీడీవో సక్రియానాయక్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అట్టివారికి నెలకు 500ల జరిమాన, పింఛన్‌దారులైతే పింఛన్ నిలిపివేత, కరెంట్, రేషన్ సరుకులు కూడా ఇవ్వబడవన్నారు. గ్రామ పంచాయతి నీటితో పాటు ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం పొందలేరన్నారు.

'కోదండరాం యాత్రకు అండగా ఉంటాం'

ఆర్మూర్: జేఏసీ చైర్మన్ కోదండరాం చేపట్టిన అమరుల స్ఫూర్తియాత్రకు అండగా ఉంటామని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మార చంద్రమోహన్ అన్నారు. శనివారం ఆర్మూర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోదండరాం యాత్రను కామారెడ్డి జిల్లాలో టీఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడాన్ని ఖండించారు. ప్రజాస్వామ్యంలో భావస్వేచ్ఛకు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కండబలంతో అమరుల స్ఫూర్తి యాత్రను అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో తెలంగాణ సాధనకు ఉద్యమం జరిగిందని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇలాగే వ్యవహరిస్తే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదన్నారు. టీఆర్ఎస్ నాయకుల , కార్యకర్తల గుండాయిజాన్ని సహించబోమని, అమరుల స్ఫూర్తి యాత్రను వెన్నుదన్నుగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయనందున ప్రజల దృష్టి మళ్లించడానికే శ్రీరాంసాగర్‌లో బహిరంగ సభ నిర్వహించారని ఆయన విమర్శించారు. రెండు పడక గదుల ఇళ్లు, దళితులకు మూడెకరాలు, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్‌లు ఇవ్వలేకపోయారన్నారు. ప్రాణహిత -చెవెళ్ల సుజల స్రవంతి పథకానికి పేరుమార్చి కాళేశ్వరం ఎత్తిపోతల అని పేరు పెట్టారన్నారు. శ్రీరాంసాగర్ సభకు బలవంతంగా జన సమీకరణ చేశారని, సభకు రానివారికి జరిమానా అని దండోరా వేయించారన్నారు. టీఆర్ఎస్ నాయకులకు దమ్ముంటే రాజీనామా చేయాలన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా చైర్మన్ పీసీ భోజన్న, పట్టణ, రూరల్ కమిటీల అధ్యక్షుడు గంగామోహన్ చక్రు, ఇట్టెం జీవన్, ప్రధాన కార్యదర్శి నర్సైనవీన్, కౌన్సిలర్ మహమూద్ అలీ, హబీబోద్దీన్, అతీక్ అహ్మద్, శికారి శ్రీనివాస్‌పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



నందిపేట విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న గంగాధర్

నందిపేట: తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ కోదండరాం చేపట్టిన అమర వీరుల స్ఫూర్తి యాత్రను పోలీసులు అడ్డుకోవడం సమంజసం కాదని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు కె గంగాధర్ అన్నారు. శనివారం నందిపేటలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సాధన కోసం అనునిత్యం పోరాడి వ్యక్తి కోదండరామేనని గుర్తు చేశారు. యాత్రపై రాళ్లు రువ్వడానికి గంగాధర్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడక ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ప్రొఫెసర్ కోదండరాం అమర వీరుల స్ఫూర్తి యాత్రను చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ యాత్ర ద్వారానే ప్రజలు మేల్కోంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా స్వామ్యదేశంలో ప్రతి ఒక్కరూ అభిప్రాయాలను చెప్పుకునే అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఆందోళనను అడుగడుగునా అడ్డుకోవడం టీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతికి నిదర్శనమన్నారు. యాత్రపై రాళ్ల దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలను నిలిపివేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కె గంగాధర్ కోరారు.

గోవింద్‌పేట్‌లో దోమల నివారణకు ఫాగింగ్



ఫాగింగ్ చేస్తున్న జీపీ సిబ్బంది

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్‌లో శుక్రవారం రాత్రి దోమల నివారణకు గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఫాగింగ్ కార్యక్రమం చేపట్టారు. ఫాగ్ మిషన్ ద్వారా మలాథిన్ ద్రావణానికి స్ప్రే చేశారు. మిషన్ నుంచి వచ్చిన రసాయనాలతో కూడిన పొగాకు దోమ, లార్వా, చనిపోతాయని గ్రామ పంచాయితీ కార్యదర్శి గంగామోహన్ తెలిపారు. ప్రస్తుతానికి ఫాగింగ్ మిషన్ అద్దెకు తీసుకుని ఫాగింగ్ చేశామన్నారు.

ప్రమాద బీమా చెక్కు పంపిణీ

నందిపేట: మండలంలోని ఖుద్వాన్‌పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శనివారం బాధిత కుటుంబానికి రూ.2.50లక్షల ప్రమాద బీమా చెక్కును పీఏసీఎస్ చైర్మన్ వాకిడి కార్తీక్ రెడ్డి అందజేశారు. ఇటీవల తెన్న మార్పాక శ్రీనివాస్(44) అనే రైతు పొలంలో ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందాడు. సొసైటీ సభ్యుడు కావడంతో ప్రమాద బీమా వర్తించింది. దీంతో మృతుని భార్య మార్పాక పద్మకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ భోజన్న, కార్యదర్శి ఆరుట్ల ఒడ్డెన్న, సిబ్బంది ఉన్నారు.

'రైతులను విస్మరిస్తున్న ప్రభుత్వం'

నందిపేట: రాష్ట్ర ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరిస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పెంట ఇంద్రుడు ఆరోపించారు. శనివారం నందిపేటలో విలేఖరులతో మాట్లాడారు. ప్రభుత్వం మా ఊరు-మన ప్రణాళికను ప్రవేశపెట్టి మూడు సంవత్సరాలు గడుస్తున్న ఎటువంటి అభివృద్ధి పనులు చేయించలేదని, ఇపుడు గ్రామ జ్యోతి పేరిట కొత్త పథకం ప్రవేశపెట్టారని విమర్శించారు. ఈ పథకంతో కూడా గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి జరగడం లేదన్నారు. వర్షాలు లేక రైతులు విలవిల్లాడుతుంటే వారివైపు కన్నెత్తి చూడడంలేదని ఇంద్రుడు అన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పూరి రుణమాఫీని ప్రకటించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట ఇంద్రుడు డిమాండ్ చేశారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ పట్టణంలోని ప్రజ్ఞ హైస్కూల్‌లో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణున్ని గొల్లభామ వేషాధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. విద్యార్థుల ఆటపాటలు, కేరింతల మధ్య శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఆహ్లాదకరంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ విద్యాసంస్థల డైరెక్టర్ నిఖిల్, ప్రిన్సిపాల్ శశికళ, ఏఓ నాగరాజు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నందిపేట: మండల కేంద్రంలోని కృష్ణవేణి, నియో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లలో శనివారం వేర్వేరుగా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అందర్ని అలరించారు. ముందుగా పాఠశాలల్లో పండగ వాతావరణం కొనసాగించారు. ప్రత్యేక పూజలు చేశారు. జ్యోతిని వెలిగించి కార్యక్రమంను ముందుకు కొనసాగించారు. అనంతరం సాంప్రదాయం ప్రకారం కృష్ణుడు వేషధారణలో ఉన్న విద్యార్థులు రంగుల మధ్య ఉట్టి కొట్టారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బుల్ కలాం, కరస్పాండెంట్ గోజూరి అరుణ్, ప్రిన్సిపాల్ హరీష్ కుమార్, డైరెక్టర్ సుభాష్‌రెడ్డి, ఇన్‌చార్జి మహేందర్, మేనేజ్‌మెంట్ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

నందిపేట: మండలంలోని నికాల్‌పూర్‌లో శనివారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల కలువ ఏర్పాటు చేసి ఉట్టికొట్టడం ప్రారంభించారు. ఇందులో పెద్ద మొత్తంలో యువకులు పాల్గొని ఉట్టి కోసం ప్రయత్నం చేశారు. పోటీ పడుతున్న యువకులపై నీళ్లు చల్లారు. అంతే కాకుండా కలువ ఎక్కుతున్న వారిని కిందకు లాగారు. ఈ ప్రయత్నంలో మేక నవీన్ అనే యువకుడు ఉట్టిని అందుకున్నాడు. అందులో ఉన్న రూ.2516 నగదును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మేక నవీన్‌ను అభినందించారు.



కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

దెంగ్యూ వ్యాధిపై అవగాహన సదస్సు

నందిపేట: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం విద్యార్థులకు డెంగ్యూవ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో విద్యార్థులకు డెంగ్యూ వ్యాధి లక్షణాలు, నివారణ, చికిత్సల గురించి మండల వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ వివరించారు. తీవ్ర జ్వరం వస్తే స్థానికంగా ప్రథమ చికిత్స చేయించుకోవాలని, ఆజాగ్రత్తగా ఉండకూడదని వెల్లడించారు. ఈ సదస్సులో కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి శాంతి, విద్యార్థులు ఉన్నారు.

'విద్యార్థి సంఘాల నాయకులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి'

ఆర్మూర్ అర్బన్ : అమరుల స్ఫూర్తి యాత్రలో విద్యార్థులపై దాడికి పాల్పడిన టీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయాలని సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పోగుల నరేష్ , పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు బి. నాగరాజు వేరువేరు ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిర్వహిస్తున్న అమరుల స్ఫూర్తియాత్ర టీఆర్ఎస్ నాయకులు అడ్డుకోని దాడి చేయడం టీఆర్ఎస్ పాలనకు నిదర్శనమన్నారు. విద్యార్థులపై దాడి చేసి నాయకులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రాంచంద్రంపల్లి గ్రామంలో ఫాంపాండ్స్, కందకాలను పరిశీలించిన కేంద్ర బృందం



ఫాంపాండ్స్, కందకాలను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

మాక్లూర్: మండలంలోని రాంచంద్రపల్లి గ్రామంలో నిర్మించిన ఫాంపాండ్స్, కందకాలను శనివారం కేంద్ర ప్రభుత్వ బృందం పరిశీలించింది. ఉపాధిహామీ పని నిమిత్తం వచ్చిన బృందం ఇట్టి పనులను పరిశీలించారు. ఫాంపాండ్స్ వలన భూగర్భ జలాలు పెరగడంతో పాటు హరితహారంలో నాటిన మొక్కలకు కూడా వీటిని వాడుకోవచ్చన్నారు. అంతేకాకుండా అటవీ ప్రాంతంలో తిరిగే జంతువులకు కూడా దాహర్తి తీరుతుందని అధికారులు వారికి వివరించడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సక్రియానాయక్, కేంద్ర ప్రభుత్వ ఆడిటర్ శర్మ, రాధాకృష్ణ, నారాయణ, విద్యానంద్, గుణం గంగారాం తదితరులు పాల్గొన్నారు.

నవ గ్రహాల ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు పూర్తి

నందిపేట: మండలంలోని నికాల్‌పూర్ గ్రామంలో హనుమాన్ మందిరం ఆవరణలో నవ గ్రహాల ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు జాతర ఉత్సవాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉత్సవాలు ప్రారంభమౌతాయి. ప్రతీ రోజు యజ్ఞం, హోమం, ప్రత్యేక పూజలు జరుగుతాయి. వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య శ్రీ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ మంగి రాములు మహరాజ్ చేతుల మీదుగా 16న నవ గ్రహాలను ప్రతిష్ఠాపించనున్నారు. అందుకు నూతనంగా ఆలయాన్ని నిర్మించారు. ప్రతీ రోజు పూజలతో పాటు అన్నదానం కొనసాగుతుందని నిర్వాహకులు చెప్పారు. విగ్రహలను కరీంనగర్ జిల్లా కేంద్రం నుంచి తీసుకువచ్చారు. వాటిని ప్రతిష్ఠాపనకు సిద్ధం చేశారు. భక్తులు జాతర ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో రావాలని సర్పంచ్ దూడ శేఖర్ కోరారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను కోరినట్లు ఆయన తెలిపారు.

● నేటి నుంచే జాతర ప్రారంభం



కరీంనగర్ నుంచి తీసుకువచ్చిన విగ్రహలు



నవ గ్రహాల ప్రతిష్ఠాపనకు సిద్ధం చేసిన ఆలయం

కొటార్మూర్ వీడీసీకి నిధులివ్వాలని ఎమ్మెల్యేకు వినతి

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలం కొటార్మూర్ గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులివ్వాలని కోరుతూ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. శనివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని ఆయన నివాసంలో కొటార్మూర్ ఉపసర్పంచ్ ఇట్టెడి నర్సారెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఇట్టెడి చిన్నసాయన్న, కోశాధికారి పేర్లగంగాధర్ గౌడ్, టీఆర్ఎస్ నాయకుడు గంగారెడ్డి కలిసి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ కొటార్మూర్ శ్మశాన వాటికలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి త్వరలోనే కొటార్మూర్‌కు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.



టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



సూక్తి

శత్రువులు ద్రోహ ం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

రంగులు వేయండి



కాంక్రీట్ నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం

పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.





ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.

జంతర్‌మంతర్

1. కాప్రారం ▸..............................
2. ఆయంల ▸..............................
3. కరంర్పూ ▸..............................

జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸....................
2. YRAE ▸....................
3. TECU ▸....................

పదాలు కనుక్కోండి

APRIL
WORD SEARCH




a	d	x	a	l	i	p	c	w	a	i
y	i	g	b	e	e	d	u	j	n	s
k	a	a	i	o	l	a	v	t	h	s
u	m	e	o	h	o	f	d	u	o	e
f	b	z	i	i	u	f	h	l	i	m
a	n	c	k	j	a	o	i	i	i	y
h	d	b	n	g	r	d	o	p	u	i
a	e	e	e	l	b	i	i	o	j	v
m	a	g	f	o	o	l	u	d	p	a
e	a	s	t	e	r	v	i	k	e	x
p	s	a	l	m	e	o	i	o	u	a
b	v	t	o	u	u	n	c	t	o	t
c	u	n	d	e	r	g	r	a	d	s
p	a	s	s	o	v	e	r	u	u	e
e	s	h	o	w	e	r	s	r	y	i
d	a	t	a	b	f	e	d	u	r	n
v	b	l	o	o	m	q	f	s	a	i
e	s	h	p	f	g	z	v	w	x	a

WORDS

showers
underground
daffodil
tulip
bloom
taurus
diamond
earth
easter
passover
fool


బొమ్మ గీయండి



చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?


దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?
బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.
టీచర్ : !!!!!!!

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా?: విలోమం జంతర్‌మంతర్: 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం జంబ్లింగ్ వర్డ్స్: 1. WOOL 2. YAER 3. CUTE

నిజామాబాద్ జిల్లాలో 144, 151 సెక్షన్ల విధింపు

❖ జేఏసీ సమావేశాలకు అనుమతి నిరాకరణ ❖ అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

(ఆంధ్రజ్యోతి-నిజామాబాద్)

తెలంగాణ రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం సభ సందర్భంగా శనివారం నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ 144, 151 సెక్షన్‌లను విధించారు. సభలు, సమావేశాలకు అనుమతులు నిరాకరించారు. నగరంలో శనివారం జేఏసీ ఆధ్వర్యంలో అమరుల స్ఫూర్తి యాత్రను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. కోదండరాం రాక కోసం ఎదురు చూశారు. ఆయనను సంగారెడ్డి జిల్లా తూప్రాన్ వద్ద అరెస్టు చేయడంతో జిల్లా వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమయ్యాయి. అఖిలపక్షాల ఆధ్వర్యంలో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు. ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కామారెడ్డి జిల్లాలో నిర్వహించిన అమరుల స్ఫూర్తి యాత్ర సందర్భంగా ఏర్పడిన ఘర్షణలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యల్లో భాగంగా సీపీ కార్తికేయ 144, 151 సెక్షన్‌లను విధించారు. నగరంలోని పలు చోట్ల భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. కలెక్టరేట్ వద్ద ఎక్కువ మంది పోలీసులను మోహరించారు. ప్రధాన ప్రాంతాల్లో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా బందోబస్తును కొనసాగించారు. డిచ్‌పల్లి మండలం ఇందల్వాయి టోల్‌గేట్ వద్ద కూడా ఉదయం నుంచే పోలీసులు తనిఖీలు చేస్తూ వాహనాలను పంపించారు. కామారెడ్డిలో జేఏసీ అమరుల స్ఫూర్తి యాత్ర సందర్భంగా శుక్రవారం జరిగిన ఘర్షణలకు నిరసనగా అఖిలపక్షం ఆధ్వర్యంలో ఈ ఆందోళనలు నిర్వహించారు. కోదండరాంను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలియడంతో ఆందోళనల్లో మరింత ఎక్కువ మంది పాల్గొన్నారు. నగరంలోని కలెక్టరేట్ వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన రాస్తారోకోలో పలువురు నేతలు పాల్గొన్నారు. కోదండరాం అరెస్టుకు నిరసనగా వర్నిలో సుమారు 200 మంది జేఏసీ నేతలు ఆందోళన చేపట్టగా వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రుద్రూరు, బోధన్‌లో కూడా జేఏసీ నాయకులు తమ నిరసనను వ్యక్తపరిచారు. రుద్రూరులో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆర్మూర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే అమరుల స్ఫూర్తి యాత్ర సందర్భంగా ఇబ్బందులు ఎదురవుతాయని ముందస్తుగా 144, 151 సెక్షన్‌లను విధించినట్లు నిజామాబాద్ నగర పోలీస్ కమిషనర్ కార్తికేయ తెలిపారు. అయితే, శాంతియుతంగా నిర్వహించతలపెట్టిన యాత్రకు అనుమతినివ్వకపోవడాన్ని, కోదండరాం అరెస్టును జేఏసీ నేతలు ఖండించారు. నిరసన తెలిపే హక్కును కూడా ప్రభుత్వం హరించివేస్తోందని వారు ఆరోపించారు. పోలీసులు మాత్రం భారీ బందోబస్తును ఏర్పాటు చేసి ఎలాంటి గొడవలు జరుగకుండా పటిష్ఠ చర్యలు తీసుకున్నారు.



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాస్తారోకో చేస్తున్న అఖిల పక్ష నేతలు



కామారెడ్డి జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు

కామారెడ్డి జిల్లా బంద్ విజయవంతం

● జేఏసీ, ప్రజాసంఘాలు, కాంగ్రెస్ నాయకుల అరెస్టు

కామారెడ్డి: జేఏసీ చైర్మన్ కోదండరాం కామారెడ్డి జిల్లాలో చెపట్టిన అమరవీరుల స్ఫూర్తియాత్రను అడ్డుకోని జేఏసీ, విద్యార్థి సంఘాల నాయకులపై టీఆర్ఎస్ నాయకులు దాడులు చేసినందుకు నిరసనగా కామారెడ్డి జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపు శనివారం విజయవంతమైంది. కామారెడ్డిలో బంద్‌లో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు, జేఏసీ నాయకులు, కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. కామారెడ్డి ఆర్అండ్‌బీ అతిథి గృహం నుంచి కొత్త బస్టాండు వైపు శాంతియాతంగా ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులను కొత్త బస్టాండు వద్ద పోలీసులు అడ్డుకోని ఆరెస్టు చేశారు. జేఏసీ కన్వీనర్ జగన్నాథమ్, కో-కన్వీనర్ సిద్ధిరాములుతో పాటు కాంగ్రెస్ నాయకులు కైలాస్ శ్రీనివాస్‌రావు, నల్లవెల్లి అశోక్, కారంగుల అశోక్‌రెడ్డి, కాంగ్రెస్ కౌన్సిలర్‌లు కైలాస్ లక్ష్మణ్, జమీల్, నర్సింలు, జేఏసీ బట్టు మోహన్, కన్నయ్య, గంగాధర్, చింతల శ్రీనివాస్, మోహన్, మెడికల్ రాజు, బాబా, పండ్ల రాజు, భూమని బాల్‌రాజు, నర్సింలును, సీపీఐ, సీపీఎం నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు వీఎల్ నర్సింహరెడ్డి, చంద్రశేఖర్, భూమన్న, దశరథ్, బానుప్రసాద్, నాగరాజు, అజాద్, నవీన్, బాలు, రజనీకాంత్‌లను పోలీసులు ఆరెస్టు చేసి రామారెడ్డి పోలీసు స్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం 2 గంటల వరకు రామారెడ్డి పోలీసు స్టేషన్‌లో ఉంచిన వారిని బీబీపేట పోలీసు స్టేషన్‌కు కాంగ్రెస్ నాయకులను, జేఏసీ నాయకులను దోమకొండ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు కైలాస్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ తమను పోలీసులు అరెస్టు చేడయం సిగ్గుచేటని విమర్శించారు.

అరెస్టుకు నిరసనగా జేఏసీ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర నాయకులు ఇత్యాల పురుషోత్తం, గుర్జల రవీందర్, జిల్లా జేఏసీ చైర్మన్ గోపాల్‌శర్మ, ఇతర విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు సీఎం కేసీఆర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు కోదండరాం ఎక్కడ బయటపెడతారోనన్న భయంతోనే అమరవీరుల స్ఫూర్తియాత్రను ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో జేఏసీ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పుప్పాలరవి, పిల్లిశ్రీకాంత్, వాసు, లాల్‌సింగ్, తదితరులు ఉన్నారు.



నిజామాబాద్‌లో జేఏసీ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

అడుగడుగునా అడ్డగింత

● నిజామాబాద్ జిల్లాలో
జేఏసీ అమరుల స్ఫూర్తి యాత్రను నిలువరించిన పోలీసులు

నిజామాబాద్ అర్బన్: టీజేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో చేపట్టిన అమరవీరుల స్ఫూర్తి యాత్రను శనివారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. శుక్రవారం కామారెడ్డిలో అమరవీరుల స్ఫూర్తి యాత్రపై టీఆర్ఎస్ నేతల దాడికి, పోలీసుల వైఖరికి నిరసనగా ధర్నాచౌక్‌లో వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో నిర్వహించిన నాయకులను పోలీసులు అరెస్టు చేసి ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్‌లలో ఉంచారు. ప్రభుత్వం నిరంకుశంగా శాంతియుతంగా యాత్ర చేయాలనుకున్నా కోదండరాంను అరెస్టు చేయడం దారుణమని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు ప్రభాకర్, డీసీసీ అధ్యక్షుడు తాహెర్‌లు ఆరోపించారు. పోలీసులు సైతం అతిగా వ్యవహరించి జేఏసీ నాయకులు, విద్యార్థులపై లాఠీచార్జి చేయడం దారుణమన్నారు. సీఎం కేసీఆర్ కోదండరాంను అడ్డుకోవాలని పోచంపాడ్ సభ ద్వారా టీఆర్ఎస్ శ్రేణులకు పరోక్షంగా చెప్పారని వారు విమర్శించారు. సీఎం ప్రోద్బలంతోనే కోదండరాంను అరెస్టు చేసి అమరుల స్ఫూర్తి యాత్రను అడ్డుకున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన కోదండరాంను అడ్డుకోవడం దారుణమని ప్రజలే టీఆర్ఎస్‌కు బుద్ధి చెబుతారన్నారు. ధర్నాచౌక్ నుంచి, జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి నేతలు ర్యాలీగా ఎన్టీఆర్ చౌరస్తాకు చేరుకొని అక్కడ రాస్తారోకో నిర్వహించగా పోలీసులు అరెస్టు చేసి 4వ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో వామపక్షాల నాయకులు ఆకులపాపయ్య, కంజర భూమయ్య, రమేష్‌బాబు, నూర్జహాన్, కాంగ్రెస్ నాయకులు కేశవేణు, సుభాష్‌జాదవ్, సుమీర్‌హైమద్, బంటురాము, విపుల్‌గౌడ్, విద్యార్థి సంఘాల నాయకులు సుధాకర్, సరిత, విద్యావంతుల వేదిక నాయకులు ఆశనారాయణ తదితరులు ఉన్నారు.

స్ఫూర్తి యాత్రపై హైడ్రామా..

నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ మైదానంలో శనివారం సాయంత్రం టీజేఏసీ నిర్వహించే సభపై ఉదయం నుంచి హైడ్రామా చోటుచేసుకుంది. ఉదయం జరిగిన ఆందోళనలో పాల్గొన్న జేఏసీ నేతలు సాయంత్రం ఎలాగైనా సభ నిర్వహించాలని చేసిన ప్రయత్నాలను పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన జేఏసీ నేతలు, జిల్లా జేఏసీ నేతలు విద్యార్థి సంఘాల నాయకులు సాయంత్రం నగరంలోని లక్ష్మీ కల్యాణ మండపంలో సభ నిర్వహించాలనుకున్నారు. కానీ సభ నిర్వహణ సమాచారం పోలీసులకు తెలియడంతో అక్కడ భారీ సంఖ్యలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆతర్వాత నిర్ణయం మార్చుకొని ధర్నాచౌక్‌లో కోదండరాం

రాష్ట్రంలో నియంత పాలన

● జేఏసీ నిజామాబాద్ జిల్లా చైర్మన్ గోపాల్‌శర్మ



మాట్లాడుతున్న గోపాల్‌శర్మ

నిజామాబాద్ అర్బన్: సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని టీజేఏసీ నిజామాబాద్ జిల్లా చైర్మన్ గోపాల్‌శర్మ విమర్శించారు. శనివారం జిల్లా కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంగా సీఎం కేసీఆరే రాష్ట్రంలో ప్రభుత్వాన్ని విమర్శిస్తే ఎంతటివారినైనా అడ్డుకోవాలని పరోక్షంగా టీఆర్ఎస్ శ్రేణులకు సూచించారన్నారు. పోచంపాడ్‌లో జరిగిన సభలో సీఎం వ్యాఖ్యల వల్లే శుక్రవారం కామారెడ్డిలో అమరుల స్ఫూర్తియాత్రను అడ్డుకున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రభుత్వ అరాచకాలు ఎక్కడ బయటపడుతాయోనని కోదండరాం యాత్రను ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు.

కోదండరాం ఓ తీవ్రవాది..

● టీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి



మాట్లాడుతున్న గంగారెడ్డి

ఖిల్లా: రాజకీయ జేఏసీ పేరుతో రాష్ట్రంలోని రైతులను కోదండరాం రెచ్చగొడుతూ కోదండరాం ఓ తీవ్రవాదిగా వ్యవహరిస్తున్నాడని టీఆర్ఎస్ జిల్లా అధ్య క్షుడు ఈగ గంగారెడ్డి ఆరోపించారు. శనివారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో వి లేకరులతో మాట్లాడారు. అమరవీరుల ముసుగులో డ్రామా ఆడుతున్నాడని పేర్కోన్నారు. రైతాంగ ం వ్యతిరేకించినప్పటికి బుద్దిరాలేదని అన్నారు. కోదండరాంలో మార్పు రాకపోవడం ఆయన అజ్ఞానానికి నిదర్శణమన్నారు. కోదండరాం కాంగ్రెస్ పార్టీ ఏజెండాగా మారి అమరవీరుల పేర్లు చెప్పుకుని రాష్ట్రంలో పర్యటిస్తున్నాడని విమర్శించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనను ఏదో వెలితి బాధిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టబడులకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ప్రజారోగ్యంపై పట్టింపేదీ?

- పల్లెల్లో అస్తవ్యస్తంగా పారిశుధ్య నిర్వహణ
- కలుషితమవుతున్న మంచినీటి వనరులు
- కామారెడ్డి జిల్లాలో ఫలితమివ్వని పారిశుధ్య వారోత్సవాలు

ఆంధ్రజ్యోతి-కామారెడ్డి: కామారెడ్డి జిల్లా ప్రజల ఆరోగ్యంపై అధికార యంత్రాగానికి పట్టింపు లేకుండా పోతోంది. పల్లెల్లో, గ్రామాల్లో, తండాల్లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారవుతోంది. మంచినీటి వనరులు కలుషితమవడం, దోమల దాడులతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా ప్రజారోగ్యంపై పటిష్టమైన కార్యాచరణను అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా విఫలమవుతోంది. ఇటీవల గాంధారి, మద్నూర్, తాడ్వాయి మండలాల్లో కలుషిత మంచినీరు, ఆహారం తీసుకోని ప్రజలు డయేరియా బారిన పడి ఆసుపత్రుల పాలయ్యారంటే జిల్లలో ప్రజారోగ్యంపై యంత్రాంగం ఎలా దృష్టి సారిస్తుందో తెలుస్తోంది. మరికొన్ని పల్లెలు, తండాల జనం వైద్యం కోసం పట్టణాలకు పరుగులు పెడుతున్నారు. ప్రధానంగా పారిశుధ్య లోపంతోనే మా రుమూల ప్రాంతాల ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో ఇటీవల పారిశుధ్య వారోత్సవాలు నిర్వహించినా.. ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. పారిశుధ్య నిర్వహణకై సంబంధిత శాఖలు ఏటా కోట్లలో నిధులు వేచిస్తున్నా వ్యాధులకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. కామారెడ్డి జిల్లాలో 323 గ్రామ పంచాయతీలుండగా 8,49,300ల జనాభా ఉంది.

పల్లెల్లో కలవర పెడుతున్న కలుషిత నీరు..

జిల్లాలోని మారుమూల పల్లెల్లు, గ్రామాలు, తండాల్లో కలుషిత నీరు ప్రజలను కలవరపెడుతోంది. పారిశుధ్యంపై మారుమూల ప్రాంతాల ప్రజలకు అవగాహన లేకపోవడంతో కలుషిత నీరు తాగడం వల్ల రోగాల బారిన పడుతున్నారు. వర్షాకాలంలో పైప్‌లైన్‌ల లీకేజీ ద్వారా మంచినీరు కలుషితమవుతోంది. గ్రామాల్లో ఈ నీటి సరఫరాతో పల్లె జనం వ్యాధుల బారిన పడుతున్నారు. వారం రోజుల క్రితం తాడ్వాయి మండలం ఎర్రాపహడ్ గ్రామంలో కలుషిత నీరు త్రాగి 40 మంది అస్వస్థతకు గురయ్యారు. అదే విధంగా గాంధారి మండలంలోని పలు తండాల్లో కలుషిత నీరు, ఆహారం తీసుకోవడం వల్ల ప్రజలు అనారోగ్యపాలయ్యారు. మరి కొన్ని తండాల్లో మలేరియా, డయేరియా తీవ్రత ఎక్కువగా ఉంటుంది. మద్నూర్ మండలంలోని కలుషిత నీరు తాగడంతో ప్రజలు అస్వస్థతకు గురయ్యారు. ప్రధానంగా మారుమూల ప్రాంతాల్లోని మంచినీటి వనరులు కలుషితమవడంతోనే ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నట్లు తెలుస్తోంది.

దోమల దండయాత్ర..

జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో దోమలు వృద్ధి చెంది గ్రామాలపై దండయాత్ర చేస్తున్నాయి. ఈ దోమల బారిన పడి చాలా మంది ప్రజలు మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులకు గురవుతున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 11 మంది మలేరియా బారిన పడినట్లు తెలుస్తోంది. కామారెడ్డి కొత్త జిల్లాగా ఏర్పడిన పటికీ జిల్లా మలేరియా అధికారి కార్యాలయం, సిబ్బంది లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది.



కౌలాస్ గ్రామంలో అపరిశుభ్రంగా వీధి ఇలా..

దోమల నివారణకు వినియోగించే ఫాగింగ్ యంత్రాలను ఇప్పటి వరకు కేటాయించలేదు. గ్రామ పంచాయతీలలో ఫాగింగ్ యంత్రాలు లేకపోవడంతో దోమలు మరింత వృద్ధి చెందుతూ ప్రజలపై దాడి చేస్తున్నాయి. ఫాగింగ్ యంత్రాలను కొనుగోలు చేసి పల్లెల్లో తండాల్లో ఉపయోగించి దోమలను నివారించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

నిధులున్నా ఖర్చు పెట్టని పరిస్థితి..

గ్రామాలు, తండాలు, పల్లెల్లో పారిశుధ్య నిర్వహణకు, ప్రజా ఆరోగ్యానికై వైద్య ఆరోగ్యశాఖ, కచ్చిత మంచినీటి సరఫరా, పంచాయతీ రాజ్ విభాగాలకు రూ.కోట్లలో నిధులు ఉంటున్నప్పటికీ సక్రమంగా ఖర్చు పెట్టకపోవడంతో ప్రజలు సీజనల్ సమయంలో అనారోగ్య బారిన పడాల్సి వస్తోంది. జిల్లా వ్యాప్తంగా గత ఆర్థిక సంవత్సరంలో ఇంటిపన్ను రూపేనా రూ.11.90 కోట్లు వసూలు చేశారు. ఈ నిధుల్లో 30శాతం పారిశుధ్య, తాగునీటి సరఫరాకు వెచించాల్సి ఉంది. గ్రామాలు, పట్టణాల్లో కాలానుగుణంగా చర్యలు చేపట్టాల్సి ఉన్నా ఆదిశగా అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకున్న దాఖాలాలు లేకపోయాయి. జిల్లాలోని 323 గ్రామ పంచాయతీలకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం 14వ ఆర్థిక సంఘం కింద రూ.16కోట్లు విడుదల చేసింది. వీటిలో స్థానిక అవసరాలకు అనుగుణంగా పారిశుధ్య నివారణకు వాడు కోవచ్చు. ఆ నిధులు కూడా ఇప్పటి వరకు ఖర్చు చేసిన దాఖలాలు లేవు. జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ నిధులను ప్రతీ పంచాయతీ ప్రత్యేకంగా పారిశుధ్య నిర్వహణకు కేటాయిస్తోంది. ఒక్కో జీపీకి రూ. 10వేల చొప్పున ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఆ నిధులను కూడా పల్లెల్లో పారిశుధ్య నివారణకు ఖర్చు పెట్టలేకపోయారు.

అధికారులు స్పందిస్తేనే..

జిల్లాలోని మారుమూల గ్రామాలు, ప్రాంతాలు, తండాలపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రజా ఆరోగ్యంపై యంత్రాంగం అప్రమత్తం కావాల్సిన పరిస్థితి ఎంతైనా ఉంది. ప్రధానంగా పంచాయతీ, పురపాలక శాఖలో పారిశుధ్య విభాగాన్ని మరింత మెరుగుపరచాలి. గ్రామాల్లో కచ్చిత మంచినీటి ట్యాంకులను సిద్ధం చేసి క్లోరినేషన్ చేయించాలి. చేతి పంపులు, బావుల వద్ద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి. మరుగుకాలువలు, గుంతల్లో దొమల లార్వా నివారణకు మందులు పిచుకారి చేయాలి. దోమల తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మలాథిన్, బైటాక్స్‌లను స్ప్రే చేయాలి. గ్రామాల్లోని విధుల్లో ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేస్తుండాలి.

బ్యాంకులకు వరుస
సెలవులతో ప్రజల ఇక్కట్లు!

- నగదు కొరతతో కామారెడ్డి జిల్లాలో ఏటీఎంల బంద్..

కామారెడ్డి రూరల్ : అసలే పండుగల సీజన్, ఆపై ఏటీఎంలలో నగదు కొరతతో సతమతమవుతున్న ప్రజలకు మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా బ్యాంకులకు వరుసగా 4 రోజులు సెలవులు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కామారెడ్డి జిల్లాలోని పలు ఏటీఎంలలో ఇప్పటికే నగదు కొరత ఉండడంతో ప్రజలు డబ్బుల కోసం పడరాని పాట్లు పడుతున్నారు. అయితే వరుసగా బ్యాంకులకు సెలవులు ప్రకటించడంతో నగదు కోసం ఇంకెన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆదివారం, రేపు కృష్ణాష్టమి, 15న స్వాతంత్ర్య దినోత్సవం ఉండడంతో వరుసగా బ్యాంకులకు సెలవులు వచ్చాయి. బ్యాంకులకు సెలవులు ఉన్నా ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా ముందు జాగ్రత్తగా ఏటీఎం సెంటర్లలో సరిపడా నగదును పెట్టడంలో బ్యాంకర్లు పూర్తిగా విఫలమయ్యారని ప్రజలు పేర్కొంటున్నారు. తమ డబ్బును బ్యాంకుల్లో దాచుకుంటే ఆ డబ్బును తమకు ఇవ్వడానికి బ్యాంకులు ఇబ్బందులు పెట్టడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ డబ్బులు తమకు ఇవ్వడానికే బ్యాంకులు ఇన్ని ఇబ్బందులు పెట్టడం సమంజసం కాదని అంటున్నారు. తాము ఏమైనా బ్యాంకుల వారి డబ్బులు అడుగుతున్నామా అని ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇదే నెలలో 25న వినాయకచవితి, 26న నాల్గవ శనివారం, 27న ఆదివారం కావడంతో వరుసగా 3 రోజులు బ్యాంకులకు సెలవులు రానున్నాయి. ఒకే నెలలో 8 రోజులు బ్యాంకులకు సెలవులు రావడం పట్ల ఉద్యోగులకు సంతోషంగా ఉన్నప్పటికీ తమకు మాత్రం నగదు బాధ తప్పడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



కామారెడ్డి జిల్లా కేంద్రంలో మూసిఉంచిన ఏటీఎం సెంటర్లు

దుబాయ్‌లో సీజీఐని కలిసిన తెలంగాణ అసోసియేషన్ సభ్యులు



దుబాయ్‌లో సీజీఐకి వినతిపత్రం అందజేస్తున్న బసంత్‌రెడ్డి

ఏర్గట్ల: దుబాయ్‌లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా-దుబాయ్, కాన్సులర్ లేబర్ ఆఫీసర్ సుమతి వాసుదేవ్‌ను కలిసి కార్మికుల వివిధ సమస్యలపై వివరాలు అందజేసినట్టు గల్ఫ్ తెలంగాణ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు బసంత్‌రెడ్డి తెలిపారు. అలాగే డ్రగ్స్ కేసులో పట్టుబడిన పూసుల శ్రీను విషయంపై చర్చించడం జరిగిందన్నారు. ఈ విషయాలపై ఆమె స్పందించి తగిన సహాయం చేస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ భేటీలో అసోసియేషన్ సభ్యులు కృష్ణ దొనికెని, తిరుపతి నారాయణపురం, రవి కటుకం తదితరులు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

ఉభయ జిల్లాల్లో.. అపూర్వ చారిత్రక సంపద

- పర్యాటక కేంద్రాలు, దేవాలయాలను పట్టించుకోని ప్రభుత్వం
- అభివృద్ధి చేస్తే భక్తులు, సందర్శకులకు మేలు
- భవిష్యత్తు తరాలకు ఉపయోగం

ఉభయ జిల్లాల్లో అపూర్వమైన చారిత్రక సంపద ఉన్నా పట్టించుకునే వారు లేరు. కాపాడేవారు లేరు. ఫలితంగా పురాతన దేవాలయాలు, కట్టడాలు దెబ్బతింటున్నాయి. చారిత్రక ఆనవాళ్లు కోల్పోతున్నాయి. పర్యాటక కేంద్రాలు ఉన్నా అభివృద్ధి అంతంతే. సీఎం కేసీఆర్‌తో సహా మంత్రులంతా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని చెప్పినా అమలుకు నోచుకోవడం లేదు. పురాతన దేవాలయాలతో పాటు ప్రకృతిసిద్ధమైన వన సంపద ఉన్న ఆదరణకు నోచుకోవడం లేదు. ఈ రెండు జిల్లాల పరిధిలో ఎస్సారెస్పీ, నిజాంసాగర్ ప్రాజెక్టులు ఉన్నా పర్యాటక కేంద్రాలుగా రూపుదిద్దుకోలేదు. రెండు రోజుల క్రితం జిల్లాకు వచ్చిన సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటతోనైనా ఈ ప్రాంతాలు అభివృద్ధి అయితే భవిష్యత్తు తరాలకు చారిత్రక సంపదను అందించే అవకాశం ఉంటుంది.

ఇందూరుగా పిలచే నిజామాబాద్ జిల్లాను.. ఐదవ శతాబ్దంలో ఇంద్రదత్త అనే రాజు పరిపాలించినందున ఆయన పేరుమీద ఇందూరుగా ముద్రపడింది. ఈ జిల్లాను పూర్వకాలంలో మౌర్యులు, శాతవాహనులు, రాష్ట్రకూటులు, చాళుక్యులు, కాకతీయులు, బౌమని సుల్తాన్‌లు, కుత్బుషాలు, మొగలులు , అసబ్‌జాయిలు పరిపాలించారు. నిజాం కాలంలో అప్పటి ప్రధాన మంత్రి సర్ సాలర్‌జంగ్-1 1876లో ఇందూరును నిజాంపేరు మీద జిల్లాగా ప్రకటించారు. నిజామాబాద్ జిల్లాగా నామకరణం చేశారు. నిజాం కాలంలో జిల్లా కేంద్రంలోని రఘునాథ ఆలయం ఆనుకొని ఖిల్లా జైలును ఏర్పాటు చేశారు. నిజాంపై తిరుగుబాటు చేసిన నేతలందరినీ ఆ జైలులోనే పెట్టారు. ఈ ఖిల్లా జైలులోనే దాశరథిని బంధించారు. నిజాంసాగర్, శ్రీరాంసాగర్, పోచారం, అలీసాగర్ ప్రదేశాలు జిల్లాలో ఉన్నాయి. డిచ్‌పల్లి రామాలయం, దోమకొండ గడి, ఉన్నాయి.

● లింబాద్రిగుట్ట..

భీంగల్ మండల కేంద్రంలో మూడు కిలోమీటర్ల దూరంలో లింబాద్రిగుట్ట ఉంది. ఈ గుట్టపై శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయం ఉంది. ఈ ఆలయానికి ఎక్కువ మంది భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. గుట్టపైన ఉన్న ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తే భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, జగిత్యాల, సిరిసిల్లా జిల్లాల నుంచి ఎక్కువ మంది భక్తులు వస్తారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటి వరకు మాత్రం దేవాదాయ, పర్యాటక శాఖ ద్వారా భక్తుల కోసం ఎక్కువగా ఏర్పాట్లు చేయలేదు.

● బడాపహాడ్...

వర్ని మండలం చందూరు గుట్టపైన బడాపహాడ్ దర్గా ఉంది. సయ్యద్ షాదుల్లా హుస్సేనీ ఈ గుట్టపైన వెలిశాడని జాతర నిర్వహిస్తారు. ప్రతి శుక్రవారం, ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు. ఈ మధ్యనే ఈ గుట్టను మరింత అభివృద్ధి చేస్తున్నారు. ఈ దర్గాకు నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, ఇతర జిల్లాల నుంచి ఎక్కువ మంది భక్తులు వస్తారు. మహారాష్ట్ర, కర్నాటక నుంచి సైతం అధిక సంఖ్యలో తరలివస్తుంటారు. ప్రకృతి ఒడి అడవిలో గుట్టపై ఉన్న దీనిని అభివృద్ధి చేస్తే మరింత ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉంది. ఇటీవల మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక దృష్టిపెట్టి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.



● ఆర్మూర్‌లో నవనాథుల సిద్ధుల గుట్ట..

ఆర్మూర్‌లోని నవసిద్ధుల గుట్ట ఎంతో ఆకర్షిస్తుంది. ఈ గుట్టకు రాళ్లన్ని పేర్చినట్టే ఉండడం వల్ల చూపరులను ఆకట్టుకుంటుంది. పూర్వకాలంలో ఈ గుట్టలపైన యోగులు, సిద్ధులు పూజలు చేసేవారు. పైన నవనాథ సిద్దేశ్వర ఆలయం ఉంది. గుట్టపైన కోనేరు ఉంది. గుట్టమీదకి వెళ్లేందుకు ఆర్మూర్ వైపు మెట్లు ఉండగా నిజామాబాద్ వైపు రోడ్డును వేశారు. వాహనాలు ప్రస్తుతం గుట్టమీదకి వెళ్తున్నాయి. గుట్టపైన విశాలమైన భూభాగం ఉండటం వల్ల ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. సిద్దులు పూజలు చేసినందున ఎక్కువ మంది భక్తులు పండుగల సమయంలో వస్తారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి నేతృత్వంలో ఈ గుట్ట అభివృద్ధికి చర్యలు చేపట్టారు. ఆలయం కోసం నిధులను కూడా విడుదల చేశారు. పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తే వేలాది మంది భక్తులు, పర్యాటకులు వచ్చే అవకాశం ఉంది.




● 17వ శతాబ్దం నాటి డిచ్‌పల్లి రామాలయం..

నిజామాబాద్ హైదరాబాద్ రహదారిలో డిచ్‌పల్లి రామాలయం ఉంది. ఈ ఆలయాన్ని తెల్లనల్లని రాళ్లతో 17వ శతాబ్దంలో నిర్మించారు. దక్షిణాధిరాష్ట్రాల శిల్పకళను పోలి ఈ ఆలయ నిర్మాణం ఉంటుంది. గుట్టపై ఉన్న ఈ ఆలయం భక్తులను ఆకట్టుకుంటుంది. చుట్టూ ప్రకృతి సంపద, పచ్చదనంతో ఈ ఆలయం ఉంది. ఆలయం చుట్టూ వనాలను పెంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే అభివృద్ధి చెందడంతో పాటు ఎక్కువ మంది భక్తులు, పర్యాటకులు వచ్చే అవకాశం ఉంది.

● సిద్ధరామేశ్వర ఆలయం..

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో ప్రముఖ శైవాలయమైన సిద్ధరామేశ్వరాలయం ఉంది. ముఖ్యమైన వాస్తురీతిలో అపూర్వకట్టడంగా ఈ ఆలయం పేరుపొందింది. పురాతన శివాలయాలను పోలి ఈ ఆలయ నిర్మాణం జరిగింది. అభివృద్ధి ఈ మధ్యనే మొదలైంది. జాతీయ రహదారికి అనుకొని ఉన్న ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తే బాగుంటుంది.

● శ్రీబస్వలింగప్ప స్వామి ఆలయం...



బిచ్కుంద మండల కేంద్రంలో శ్రీబస్వలింగప్ప స్వామి ఆలయం ఉంది. కర్నాటక, మహారాష్ట్ర సరిహద్దులకు దగ్గరగా ఉండటం వల్ల ఎక్కువ మంది భక్తులు వస్తారు. దేవాలయ శాఖ తరఫున అభివృద్ధి చేస్తే భక్తులకు మరింత ఉపయోగం ఉంటుంది.



● అష్టముఖి కోనేరు..

ఎడపల్లి మండలం జానకంపేటలో అష్టముఖి కోనేరు ఉంది. నర్సింహస్వామి ఆలయంలో ఉన్న ఈ కోనేరు బహుళప్రాచుర్యం పొందింది. తొమ్మిదవ శతాబ్దంలో చాళుక్య రాజులు ఈ ఆలయంను నిర్మించారు. ఈ ఆలయంలో ఉన్న అష్టముఖి కోనేరులో అమావాస్య రోజున స్నానాలు చేస్తే అనుకున్న కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. ఆరోజున వేలాది మంది భక్తులు వచ్చి స్నానం చేస్తారు.

● త్రివేణి సంగమం.. కందకుర్తి..

త్రివేణి సంగమం అయిన ఈ ప్రాంతంలో గోదావరి, మంజీరా, హరిద్ర నదులు కలుస్తాయి. ఈ ప్రాంతానికి ప్రాచుర్యం కూడా ఎక్కువగా ఉంది. మహారాష్ట్ర నుంచి ఒకేసారి జిల్లా సరిహద్దు అయిన కందకుర్తి వద్ద ఈ మూడు నదులు కలుస్తాయి. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది.

● శ్రీచక్రేశ్వర దేవాలయం....

బోధన్‌లో కళ్యాణి చాలుక్యరాజులు నిర్మించిన శ్రీచక్రేశ్వర దేవాలయం ఉంది. పురాతన శివాలయమైన ఈ గుడికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. జిల్లా ప్రజలతో పాటు మహారాష్ట్ర నుంచి ఎక్కువ మంది భక్తులు వస్తారు. మహాశివరాత్రి, ఇతర రోజుల్లో వేలాది మంది భక్తులు ఈ ఆలయంలో పూజలు చేస్తారు. ఎంతో ప్రాముఖ్యం ఉన్న ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తే ఎక్కువ మందికి ఉపయోగపడుతుంది. పురాతన ఆలయమైన ఈ ఆలయం అభివృద్ధికి చర్యలు చేపట్టాల్సి ఉంది.



● కాలబైరవస్వామి ఆలయం..

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలో ఈ ఆలయం ఉంది. ఈ ఆలయాన్ని 23వ కీర్తంకర్ పరుశ్వనాథ నిర్మించారు. ఈసన్నపల్లి గ్రామంలో ఉన్న ఈ ఆలయానికి భ క్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. జిల్లాతో పాటు నిజామాబాద్, సిరిసిల్లా, మెదక్‌తో పాటు రాష్ట్ర రాజధాని నుంచి కూడా భక్తులు వస్తూంటారు. ఈ ఆ లయ అభివృద్ధి మాత్రం ఎక్కువగా కావడం లేదు. ప్రభుత్వం పట్టించుకుంటే భక్తులకు సౌకర్యాలు మెరుగయ్యే అవసరం ఉంది.

● దోమకొండ కోట...

కామారెడ్డి జిల్లాలోని దోమకొండ మండల కేంద్రంలో ఈ కోట ఉంది. జాతీయరహదారికి ఐదు కిలోమీటర్ల దూరంలో కోటను రెడ్డిరాజులు నిర్మించారు. 18వ శతాబ్దంలో ఈ కోట నిర్మాణం చేశారు. ఈ కోట నిర్మాణం ఆస్ఫాజాహీ వంశస్థుల శిల్పకళ నైపుణ్యాన్నిపోలి ఉంటుంది. కోట ఆలయంలో శివాలయం ఉంది. కోటలోపల కాకతీయ శిల్పకళను పోలిన నిర్మాణాలు కన్పిస్తాయి. ప్రతియేడు వంశీయులు పూజలు చేస్తారు. జాతీయ రహదారికి దగ్గరగా ఉన్న ఈ కోటను మరింత అభివృద్ధి చేస్తే పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

● బుగ్గరామలింగేశ్వర ఆలయం..

రామారెడ్డి మండలంలో బుగ్గరామేశ్వర ఆలయం ఉంది. ఈ ఆలయంకు ఎక్కువ మంది భక్తులు వస్తారు. అటవీ ప్రాంతంలో ఉండటం వల్ల పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశం ఈ ఆలయానికి ఉంది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలతో పాటు కరీంనగర్, ఉమ్మడి జిల్లాల నుంచి ఎక్కువ మంది భక్తులు వస్తారు. నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తే భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉంది.




● హనుమాన్ మందిరం...

జిల్లా కేంద్రాన్ని ఆనుకొని సమర్ధరామదాసు నిర్మించిన హనుమాన్ ఆలయం ఉంది. సారంగపూర్ వద్ద గుట్టపైన శివాజి గురువు సమర్ధరామదాసు ఈ ఆలయాన్ని నిర్మించారు. 450 ఏళ్లకుపైగా చరిత్ర ఉన్న ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తే భక్తులతో పాటు ఎక్కువ మంది పర్యాటకులు వచ్చే అవకాశం ఉంది.



● చరిత్రకు నిలయం.. కంఠేశ్వరాలయం...

జిల్లాలోని కంఠేశ్వరాలయానికి చాలా చరిత్ర ఉంది. ఈ ఆలయాన్ని శాతవాహనుల రాజు రెండవ శాతకర్ణి కట్టించారు. ప్రముఖ శివాలయంగా అప్పటి నుంచి ఈ ఆలయం కొనసాగుతోంది. ఈ గుడి గోపురం ఉత్తరాధి రాష్ట్రాలలో నిర్మించే ఆలయాల కట్టడాలను పోలి ఉంటుంది. రథ సప్తమి రోజు ఈ ఆలయంలో పెద్దఎత్తున పూజలు జరుగుతాయి. భారీగా భక్తులు తరలివస్తారు. పురాతన కట్టడమైన దేవాలయ సంపదను కాపాడటంతో పాటు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశం ఎక్కువగా ఉంది. నగరం నడిబొడ్డున ఉన్న ఈ ఆలయానికి ప్రభుత్వం నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తే మరింత ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది. వేములవాడ, కాళేశ్వరం తర్వాత అతిపెద్ద శివాలయంగా ఈ దేవాలయం పేరుపొందింది.



● రాష్ట్రకూటుల విజయ చిహ్నం.. ఖిల్లా రామాలయం...

ఖిల్లా రామాలయాన్ని 10వ శతాబ్దంలో రాష్ట్రకూటులు నిర్మించారు. వారి విజయానికి చిహ్నంగా ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. ఆ తర్వాత అల్లాఉద్దీన్ ఖిల్జీ 13వ శతాబ్దంలో దండయాత్ర చేసి ఇందూరును ఆక్రమించుకున్నాడు. ఆయన నుంచి తర్వాత బ్రహ్మణీసుల్తాన్‌లు , కుత్బుషాహీ సుల్తాన్‌లకు వెళ్లింది. వారి పరిపాలన అనంతరం అసాబ్‌జాహీ చేతుల్లోకి వెళ్లింది. ప్రస్తుతం ఉన్న ఆలయం చుట్టూ ఉన్న కట్టడాలన్ని వారి కాలంలోని శిల్పకళను పోలి ఉంటుంది. ఈ ఆలయానికి భక్తుల రాక ఎక్కువగానే ఉంటుంది. ఈ ఆలయం పక్కనే బడారామమందిర్ ఆలయంను శివాజీ గురువు సమర్థరామదాసు నిర్మించారు. నిజామాబాద్‌కు ప్రధాన ఆకర్షణగా ఈ ఆలయం నిలుస్తుంది. గుట్టపైన ఈ ఆలయానికి చుట్టుపక్కల ఉన్న భూమిని అభివృద్ధి చేస్తే ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది. గుట్టపై ఉండటం వల్ల పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందనుంది. ఈ రామాలయం పక్కనే నిజాంకాలంలో నిర్మించిన ఖిల్లా జైలు కూడా ఉంది. ఈ జైలులోనే దాశరధిని బంధీగా ఉంచారు. ఇక్కడినుంచే ఆయన కవిత్వాన్ని రాయడం మొదలుపెట్టారు. ఈ మధ్యనే మంత్రులు, ఎంపీలు జైలును సందర్శించారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. నిధులు విడుదల చేస్తామని తెలిపారు. ఈ జైలులో ఉన్న దాశరధి గదిని స్మారక కేంద్రంగా మారుస్తామని తెలిపారు. ప్రత్యేక నిధులు కేటాయించి ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తే భారీ ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉంది.





● పర్యాటక ప్రాంతాలుగా ఎస్సారెస్పీ, నిజాంసాగర్ ప్రాజెక్టులు..

● ఎస్సారెస్పీ...

గోదావరిపై నిర్మించిన ఈ ప్రాజెక్టుపైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటి వరకు మాత్రం ఎలాంటి అభివృద్ధి చేయలేదు. జాతీయ రహదారి 44 పక్కనే ఉన్న అభివృద్ధి మాత్రం చేయడం లేదు. రెండు రోజుల క్రితం జిల్లాకు వచ్చిన సీఎం కేసీఆర్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు రీతిలో అభివృద్ధి చేస్తే ఎక్కువ మంది పర్యాటకులు వచ్చే అవకాశం ఉంది. బోటింగ్ ఉన్న ఫలితం మాత్రం లేదు. ఎక్కువ సమయం అందుబాటులో లేదు. చాపలు పట్టడానికి మాత్రమే బోటింగ్ ఉపయోగపడుతుంది. హైదరాబాద్ నుంచి మహారాష్ట్రవైపు వెళ్లే ఎక్కువ మంది ఈ ప్రాజెక్టుపైకి వచ్చి చూసి వెళ్తారు. ఇక్కడ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే ఆదాయంతో పాటు టూరిస్టుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

● నిజాంసాగర్..

నిజాంసాగర్ ప్రాజెక్టును నిజాం నిర్మించారు. మంజీరా నదిపై నిర్మించిన ఈ ప్రాజెక్టు ప్రకృతి రమణీయానికి పెట్టింది పేరు. నిజాంసాగర్ వద్ద గుట్టల మధ్య నిర్మించిన ఈ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే రాష్ట్ర పర్యటకులతో పాటు పక్కనే ఉన్న మహారాష్ట్ర నుంచి ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉంది.

● చిన్న ప్రాజెక్టులు..

ఈ రెండు జిల్లాలలో వీటితో పాటు పోచారం, అశోక్‌సాగర్, అలీసాగర్ వంటి చిన్న ప్రాజెక్టులు ఉన్నాయి. కౌలాస్‌నాలా వంటి చారిత్రక కట్టడాలు ఉన్నాయి. తడ్‌పాకల్ లాంటి గోదావరి ఒడ్డున ఉన్న పర్యాటక కేంద్రాలు ఉన్నాయి. ఈ రెండు జిల్లాల పరిధిలోని దేవాలయాలు, పర్యాటక కేంద్రాలను ప్రభుత్వం నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తే భక్తులకు, పర్యాటకులకు ఉపయోగపడే అవకాశం ఉంది.

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

HIT.. SUPERHIT.. నేడే చూడండి



ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15
ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40
ASIAN CINEMAS ATTAPUR అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN RADHIKA MOVIEPLEX కాప్రా 10.40,1.25,4.30,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45
PVR CINEMAS INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00
PVR CINEMAS RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10
PVR CINEMAS CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00
PVR CINEMAS FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00
INOX GVK One Mall 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40
INOX M.P. Mall 10.00,1.00,4.05,7.10,10.15
BIG Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20
Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20
Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20
Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00
TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50
Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30
MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
MULTIPLEX BVK L.B.NAGAR 10.45,1.45,4.45,10.30
ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15
GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30
- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25
SVC ప్రతిమా - కరీంనగర్ 1.50,4.40

శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీమయూరి 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 2.15,6.15,9.15

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15
స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00
యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

SUPERHIT.. నేడే చూడండి



PRASADS	9.00,11.45,2.30,5.00,8.15,11.00
PVR Cinemas Inorbit Mall	10.30,1.35,4.20,7.05,10.10
PVR Cinemas RK Complex	బంజారాహిల్స్ - 10.25,4.05,11.00
PVR Cinemas Central Mall	10.55,2.00,4.25,7.15,10.25
PVR Cinemas Froum Mall	10.20,11.35,1.25,4.30,7.35,10.40
INOX GVK One Mall	10.05,1.10,4.10,7.15,10.20
INOX M.P. Mall	- 9.50,12.50,4.20,7.20,10.20
BIG Cinemas Ameerpet	- 10.30,4.30,7.40,10.30
BIG Cinemas Shameerpet	శామీర్‌పేట్ - 10.20,4.20,10.40
Cinépolis Kukatpally	- 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis CCPL - Malkajgiri	- 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis Attapur	- 10.10,1.10,4.10,7.10,10.10
Asian GPR Multiplex Kukatpally	10.25,4.20,7.40,10.20
Asian Cinemas Attapur	10.25,1.20,1.40,4.15,7.15,10.15
Asian Radhika Movieplex Kapra	10.30,4.20,7.20,10.20
Asian Cine Square Uppal	10.40,1.40,1.45,4.40,7.25,10.40
Cine Planet	10.35,1.15,4.30,7.20,10.15
Miraj Cinemas	- దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20
T	ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00
BVK Multiplex L.B.Nagar	10.45,4.15,7.15,10.15
Asian Cinemas	10.40,1.40,4.35,4.45,7.30,10.25
Geetha Asian	10.35,1.25,4.20,7.20,10.20
SVC	కరీంనగర్ - 11.15,7.40,10.25
S2 Cinemas	9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC Cinemas మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50

సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15

గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00

షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30

స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00

లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC CINEMAS **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC CINEMAS **సంగీత** - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 10.15,1.15,4.15,7.15,10.15

PVR CINEMAS INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.20,1.20,7.45

PVR CINEMAS CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30

PVR CINEMAS FROUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40

INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15

INOX M.P. Mall Kachiguda ఎ/సి - 10.10,4.05,10.00

BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55

Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35

Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40

ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30

ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.50,1.35,7.30,10.40

ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20

Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20

MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40

T² ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15

BVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00

ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35

GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30

SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40

S2 CINEMAS WARANGAL - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30

సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15

షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00

మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30

జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15

మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ఆంధ్రజ్యోతి
16 6
బాల్కొండ
నిజామాబాద్ । ఆదివారం 13 ఆగస్టు 2017
బాల్కొండ । కమ్మర్‌పల్లి । వేల్పూర్ । మోర్తాడ్ । భీమ్‌గల్ । మెండోర । ముప్కాల్ । ఏర్గట్ల

హలో..హలో..

కమ్మర్‌పల్లి మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	9989050835	ఏపీఎం	8790990172	ఏఈ, ట్రాన్స్‌కో	9440811640
తహసీల్దార్	9491036906	ఏపీవో	7095510115	ఏవో	7288894583
ఈవోపీఆర్డీ	8333852397	ఎంఈవో	7396245978	ఉ.తహసీల్దార్	9721824174
ఎస్ఐ	9440795458	ఏఈ, పీఆర్	9848423005	కస్తూర్బా స్కూల్ ప్రత్యేకాధికారి	9493548697
ఎఫ్ఆర్‌వో	7382633362	ఏఈ, ఇరిగేషన్	9704917669		

మూన్నాళ్ల ముచ్చటగా మారిన రోడ్డు

- నెలరోజులకే పాడైపోయిన వైనం
- దెబ్బతిన్న మెండోర, ముప్కాల్ రోడ్డు
- పట్టించుకోని అధికారులు

మెండోర: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల వ్యయంతో గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన రహదారులు మూన్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి. మెండోర మండల కేంద్రం నుంచి ముప్కాల్ బైపాస్ రోడ్డు వరకు ఆరు కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ రహదారిని సుమారు 274.40 లక్షల వ్యయంతో నెల రోజుల కిందట నిర్మించిన ఈ రోడ్డు పూర్తిగా కంకర తేలి ప్రమాదకరంగా మారింది. రోడ్డు నిర్మాణం సమయంలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరించి పనులు జరిపారని ప్రజలు వాపోతున్నారు. మెండోర నుంచి ముప్కాల్ వరకు వేసిన రోడ్డు మూడు రోజులకే దెబ్బతింది.



మెండోర, ముప్కాల్ గ్రామాల మధ్య పూర్తిగా దెబ్బతిన్న రోడ్డు

వాహనాలు తిరుగుతుండడంతో రానురానూ ఈ రోడ్డు పూర్తిగా ప్రమాదకరంగా మారింది. సీఎం కేసీఆర్ గ్రామీణ ప్రాంతాల్లో రవాణా పరంగా రోడ్లు బాగుండాలని, ఈ రోడ్డుమీదుగా వెళ్లే ప్రయాణికులు కోట్లు ఖర్చు చేస్తుండగా, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు జరిపి చేతులు దులుపుకుంటున్నారని ప్రయాణికులు, స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దెబ్బతిన్న రోడ్డును బాగుచేయించాలని ప్రజలు కోరుతున్నారు.

దెబ్బతిన్న రోడ్డువైపు కన్నెత్తి చూడని అధికారులు



మెండోర నుంచి ముప్కాల్ వరకు వేసిన రోడ్డు నెలరోజులు గడవక ముందే పూర్తిగా దెబ్బతింది. ఈ రోడ్డుపైపు అధికారులు కనీసం కన్నెత్తి చూడటం లేదు. రోడ్డు పనులను కాంట్రాక్టర్ హడావిడిగా చేపట్టి, రెండు రోజుల్లో పనులను పూర్తిచేసి చేతులు దులుపుకున్నారు. దీంతో వేసిన రెండు రోజులకే రోడ్డుపై కంకర తేలింది. దీంతోపాటు వాహనాలు కూడా వెళ్తుండడంతో రోడ్డు పూర్తిగా మరింత దెబ్బతింటుంది. అధికారులు స్పందించి రోడ్డును బాగుచేయాలి.

– మిట్టపల్లి సాయరెడ్డి, మెండోర

వేసిన నెల రోజులకే రోడ్డు ఇలాగైతే ఎలా?



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ రోడ్లు బాగుండాలని కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుండగా, ఈ పనులను చేపట్టిన కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా దెబ్బతింటున్నాయి. కోట్లాది రూపాయలు ఖర్చుచేసి నిర్మించిన ఈ రోడ్డు నెల రోజుల్లోనే పూర్తిగా దెబ్బతింది. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే నరకప్రాయంగా మారుతుంది. రోడ్డు వేసిన కాంట్రాక్టర్, అధికారులు చర్యలు తీసుకుని మరమ్మతు చర్యలు చేపట్టాలి.

– పడిగెల సాయరెడ్డి, మెండోర

ఇంటర్వ్యూ

ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవాలు జరిగేలా చర్యలు


టీ.రమాదేవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, భీమ్‌గల్

ఆంధ్రజ్యోతి: మండలంలో ఇప్పటివరకు ఎన్ని సఖీ, షీ టీం కమిటీలు ఏర్పాటు చేశారు? సక్రమంగా పనిచేస్తున్నాయా?

సూపర్‌వైజర్: సఖీ, షీ టీం కమిటీలు అన్ని పంచాయితీల్లోనూ ఉన్నాయి. అన్ని కమిటీలు బాగానే పనిచేస్తున్నాయి.

ఆంధ్రజ్యోతి: ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులొచ్చాయి? ఎన్ని పరిష్కరించారు?

సూపర్‌వైజర్: ఇప్పటివరకు 32 దరఖాస్తులొచ్చాయి. దూరప్రాంతాల్లోనున్న కారణంగా కౌన్సిలింగ్‌కు రాక పెండింగ్‌లోనున్నాయి.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎంతమంది గర్భిణిలున్నారు? వీరికి ఏవిధమైన పౌష్టికాహారం అందజేస్తున్నారు?

సూపర్‌వైజర్: మండలంలో 708 మంది గర్భిణులున్నారు. 558 మంది బాలింతలు పౌష్టికాహారం పొందుతున్నారు.

ఆంధ్రజ్యోతి: వీరు ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారా ?

సూపర్‌వైజర్: వీరు ప్రభుత్వాసుపత్రుల్లోనే వైద్యం పొందుతున్నారు. ఇంటింటికీ ప్రచారం నిర్వహించి కేసీఆర్ కిట్, అమ్మఒడి తదితర పథకాలపై అవగాహన కల్పించడంతో ప్రభుత్వాస్పత్రికి వెళ్లేందుకు గర్భిణులు ఆసక్తి చూపుతున్నారు.

ఆంధ్రజ్యోతి: ఎంఆర్ వ్యాక్సిన్‌పై ప్రజలకు ఏవిధంగా అవగాహనకల్పిస్తున్నారు?

సూపర్‌వైజర్: తొమ్మిది నెలల బిడ్డ నుంచి పదిహేనేళ్ల పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని ప్రచారం నిర్వహిస్తున్నాం.

– భీమ్‌గల్

వేణుగోపాల్ యాదవ్ నియామకం పట్ల హర్షం

బీమ్‌గల్: జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ యాదవ్ తెలుగు చలనచిత్ర పరిశ్రమ హైదరాబాద్ రీజియన్ సెన్సార్ బోర్డు సభ్యుడిగా నియమితులు కావడం పట్ల జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు కర్క గంగారెడ్డి, మండల టీడీపీ నాయకులు హర్షం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీడీపీలో విద్యార్థి నాయకుడిగా వేణుగోపాల్ యాదవ్, యువజన నాయకుడిగా పదవులను చేపట్టి విద్యార్థులకు ఎన్నో సేవలందించారన్నారు. హర్షం వ్యక్తం చేసినవారిలో మండల టీడీపీ అధ్యక్షుడు మూలిగే మహిపాల్, తెలుగు యువత నాయకులు పార్థసారథి, తొగిటి నరేష్‌తోపాటు పలువురు ఉన్నారు.

రైతులకు టేకు స్టంప్స్ పంపిణీ


టేకు స్టంప్స్‌ను పంపిణీ చేస్తున్న దృశ్యం

బాల్కొండ: ముప్కాల్ మండలంలోని వేంపల్లిలో శనివారం రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో టేకునారును పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారంలో భాగంగా రైతులకు టేకు నారును అందజేశారు. రైతులు గట్ల వెంబడి వీటిని నాటుకోవాలని సూచించారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, రైతులు పాల్గొన్నారు.

'యువత క్రీడల్లో రాణించాలి'

డిచ్‌పల్లి: యువత చెడు మార్గాలకు దూరంగానుంటూ మంచి మార్గంలో ముందుకు సాగి, కేంద్ర ప్రభుత సంక్షేమ అభివృద్ధి ఫలాలను గ్రామీణ ప్రజలకు వివరించాలని బీజేపీ రూరల్ ఇన్‌చార్జి గడ్డం ఆనంద్‌రెడ్డి అన్నారు. రెండు రోజుల పాటు మండలంలోని ధర్మారం(బీ) గ్రామంలో జరుగనున్న దీన్‌దయాల్ ఉపాధ్యాయ క్రీడాపోటీలను శనివారం ఆనంద్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ, యువత డ్రగ్స్ మాఫియా మత్తు పదార్థాలకు బానిస కాకుండా వివేకానందుని బాటలో నడవాలని పిలుపునిచ్చారు. క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని గెలుపుగా స్వీకరించి ప్రతి క్రీడాకారుడు ముందుకు సాగాలన్నారు. బీజేపీ జిల్లా సీనియర్ నాయకుడు మేక బాగారెడ్డి, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, నియోజకవర్గ పార్టీ ప్రతినిధులు కేపీరెడ్డి యాదవ్, ఇందల్వాయి అధ్యక్షుడు రాజన్న, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


అల్లయ్య-కొండయ్యకు గ్రామస్థుల పూజలు

బాల్కొండ: వర్షాలు సంవృద్ధిగా కురిసి, పాడి అభివృద్ధి చెందాలని కోరుతూ బాల్కొండ మండల కేంద్రంలోని కిల్లాలో మల్లయోధులైన అల్లయ్య-కొండయ్య విగ్రహాలకు శనివారం గ్రామస్థులు పూజలు జరిపారు. అలనాటి అల్లకొండను పాలించిన మల్లయోధుల విగ్రహాలకు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నైవేద్యాలు సమర్పించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోతున్నాయని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు సంమృద్ధిగా పండాలని కోరుతూ గ్రామస్థులు అభిషేకాలు నిర్వహించారు.


మల్లయోధులు అల్లయ్య-కొండయ్యల విగ్రహం

లెన్స్ స్టోరీ

పిచ్చిమొక్కలు తొలగించరూ..


పిచ్చిమొక్కలు పెరిగిన దృశ్యం

భీమ్‌గల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వెనుక ఖాళీ ప్రాంతంలో విపరీతంగా పిచ్చిమొక్కలున్నా, ఆ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరం. కార్యాలయం వెనుక తహసీల్దార్ క్వార్టర్ (ప్రస్తుత ఎస్టీవో) ముందు పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగినా ఆ ప్రాంతంలో పరిశుభ్రం చేయడం లేదు. ఆ స్థలంలో పిచ్చిమొక్కలు తొలగించి హరితహారం మొక్కలు అధికారులు నాటిస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ప్రొ. కోదండరాంను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం

- సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ కార్యదర్శి సారా సురేష్

కమ్మర్‌పల్లి: అమరవీరుల స్ఫూర్తియాత్రను కామారెడ్డిలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రైతుల ముసుగులో అడ్డుకుని, కోదండరాంపై దాడికి పాల్పడడం అప్రజాస్వామికమని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ కార్యదర్శి సారా సురేష్ తీవ్రంగా ఖండించారు. స్థానికంగానున్న పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ, ఎందరో అమరవీరుల త్యాగాలు, విద్యార్థుల బలిదానాలు, ప్రజా ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర పాలన వారి ఆశయాలకనుగుణంగా సాగడంలేదని, పాలకులు తమ సొంత ప్రయోజనాల కోసమే రాష్ట్ర పాలన సాగిస్తున్నారని విమర్శించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఇసుక మాఫియాను నడిపిస్తున్నారని, కొందరు భూదందాలకు, కాంట్రక్టర్ల పేర కమీషన్ లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నిజాంసాగర్ ప్రాజెక్ట్‌ను పరిరక్షించాలని, ఆయకట్టు రైతులకు మంజీరా నీరందించాలని రైతుల పక్షాన మాట్లాడేందుకు జిల్లాకు వచ్చిన కోదండరాంను టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అడ్డుకోవడం సరైన విధానంకాదన్నారు. ప్రజలు, రైతుల పక్షాన ముందుకు సాగే నాయకులు అరెస్టులు, దాడులకు భయపడకూడదని కోదండరాంకు మద్దతు పలికారు, ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ నాయకులు కిషన్ , సత్తెక్క, బాలయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సారా సురేష్

ఉప్లూర్‌లో.. ఉచిత కంటి వైద్యశిబిరం


కంటిపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు

కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్ ఆరోగ్య ఉపకేంద్రంలో శనివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 40 మందికి కంటిపరీక్షలు నిర్వహించి, వీరిలో 17 మందికి మోతిబిందు ఉన్నట్లు డాక్టర్ జయలక్ష్మి నిర్ధారించారు. వీరిని నిజామాబాద్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో ఏఎన్ఎంలు కృష్ణవేణి, సమంత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హలో..హలో..

వేల్పూర్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	7095510983	ఏపీఎం	8790990142	మం.పశువైద్యాధికారి	9603625163
తహసీల్దార్	9491036905	పీహెచ్‌సీ డాక్టర్	9440795469	ఈజీఎస్‌ఏపీవో	7095510130
ఈవోపీఆర్డీ	9347356708	ఎంఈవో	8341146834	ట్రాన్స్‌కో ఈవో	9440811636
ఎస్సై	9440795469	ఐకేపీ ఏపీఎం	8790990142	ఆర్‌డబ్ల్యూఎస్ ఈవో	8885553302
వ్యవసాయాధికారి	7288894585	ఇరిగేషన్ ఏవో	9701367502		

శిథిలావస్థకు చేరిన శాఖా గ్రంథాలయం

● పైకప్పు కురుస్తున్నా పట్టించుకోని అధికారులు ● మరుగుదొడ్లు, మంచినీటి సమస్య జఠిలం



భీమ్‌గల్ శాఖా గ్రంథాలయం

జర దేఖో!!



వర్షానికి నానిపోయిన గోడలు

భీమ్‌గల్: స్థానికంగా ఉన్న శాఖా గ్రంథాలయం సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతున్నా, ఆ శాఖ అధికారులు దీని అభివృద్ధి పట్ల శ్రద్ధచూపకపోవడంతో చదువరులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలోనున్న ఈ శాఖా గ్రంథాలయానికి 1993లో సొంత భవనం నిర్మించినప్పటికీ కనీస సౌకర్యాలు కల్పించకపోగా, ప్రస్తుతం ఆ భవనం శిథిలావస్థకు చేరింది. 35 ఏళ్ల కిందట నిర్మించిన ఈ భవనం స్లాబ్ ప్రస్తుతం చెడిపోయి వర్షం కురుస్తుండడంతో రీడర్స్ రూం మొత్తం జలమయమవుతోంది. గ్రంథాలను భద్రపరిచే గది పరిస్థితి కూడా తీసిపోవడంలేదు. ఈ శాఖా గ్రంథాలయానికి సంబంధించి 1,670 మంది శాశ్వతసభ్యులుండగా, ప్రతీరోజూ 80మందికి పైగానే వస్తుంటారు. వీరికోసం దిన, వార, పక్ష, మాసపత్రికలతోపాటు, విద్యార్థులకు అవసరమైన అనేక రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయి. ఇవేకాకుండా నవలలు, చిన్నారుల కథలు, భక్తిసాహిత్యం కూడా అందుబాటులో ఉంటుంది. చుట్టుపక్కల గ్రామాల వారు సైతం ఈ శాఖా గ్రంథాలయానికి వచ్చి అవసరమైన పుస్తకాలను చదువుతుంటారు. ఇంతపెద్ద గ్రంథాలయంలో రీడర్ల కోసం కనీసం మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతుంటారు. శాఖా గ్రంథాలయం చుట్టూరా ప్రహరీ కూడా లేకపోవడంతో చుట్టుపక్కలవారు మల, మూత్ర విసర్జన చేస్తుండడంతో ఈ ప్రాంతం తీవ్ర దుర్గంధంతో నిండిపోతుంది. శాఖా గ్రంథాలయ పరిస్థితిని సమీక్షించి, మరమ్మతులు చేపట్టి, మౌలిక వసతులు చేపట్టాలని చదువరులు సూచిస్తున్నారు. లేకుంటే భవనం కూలిపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రంథాలయ వారోత్సవం నాటికి ప్రహరీ, మరుగుదొడ్ల మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

సమస్యను అధికారులకు విన్నవించాం



భీమ్‌గల్ గ్రంథాలయంలో నెలకొన్న సమస్యల గురించి అధికారులకు వివరించాం. గతంలో స్థానిక ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డిని కూడా కలిసి గ్రంథాలయ దుస్థితిని గురించి వివరించాం. నిధులు వస్తేగాని సమస్యలు తీరవు. ప్రహరీ, మరుగుదొడ్లు నిర్మించాల్సిన అవసరం ఎంతైనావుంది. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటే గ్రంథాలయం మరింత అభివృద్ధి చెందుతుంది.

– గంగాధర్, గ్రంథపాలకుడు

ఎస్‌ఆర్ ప్రైమ్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు

నిజామాబాద్ రూరల్: మండలంలోని పాంగ్రా గ్రామ పంచాయతీ పరిధి ఎస్‌ఆర్ ప్రైమ్ పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో క్యాంపస్ ప్రాంగణాన్ని హోరెత్తించారు. కృష్ణుడు, గోపికలతో కలిసి విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. శ్రీకృష్ణుని లీలలపై విద్యార్థులు గీతాలు ఆలపించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం జరిగింది క్యాంపస్ ఇన్‌చార్జి భగవాన్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు, పీటీ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల పికెటింగ్

డిచ్‌పల్లి: తెలంగాణ జేఏసీ అధ్యక్షుడు కోదండరాం శనివారం తెలంగాణ విశ్వ విద్యాలయానికి వస్తున్న విషయం తెలుసుకుని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిచ్‌పల్లి సీఐ తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు ఇందల్వాయి టోల్‌గేట్ వద్ద భారీగా పోలీసులను పికెటింగ్ ఏర్పాటు చేయించారు. కోదండరాం యాత్రను కామారెడ్డిలో శుక్రవారం పోలీసులు అడ్డుకుని హైదరాబాద్‌కు పంపిన విషయం తెలిసిందే. ఈ విషయమై సీఐ తిరుపతిని ఆంధ్రజ్యోతి ప్రశ్నించగా, పికెటింగ్ ఏర్పాటుచేసిన విషయం వాస్తవమేనన్నారు. డ్రగ్స్ మాఫియా కేసులో ఓ నిందితుడు పరారై జాతీయ రహదారి మీదుగా వస్తున్న కారణంగానే పికెటింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఏదేమైనా జాతీయ రహదారిపై పోలీస్ పికెటింగ్ ఏర్పాటు పలు అనుమానాలకు తావిస్తుంది.

పిల్లలకు మీజిల్స్, రుబెల్లా వ్యాధి నివారణ టీకాలను వేయించాలి

● సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు ఆర్.నర్సయ్య

సిరికొండ: మీజిల్స్ (తట్టు), రుబెల్లా వ్యాధి నివారణ కోసం ఎంఆర్ టీకాలను తొమ్మిదేళ్ల వయసు నుంచి పదిహేనేళ్ల వయస్సులోపు పిల్లలందరికీ తప్పనిసరిగా వేయించాలని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు ఆర్.నర్సయ్య తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. సొసైటీ ఆధ్వర్యంలో ముద్రించిన పోస్టర్లు, కరపత్రాలను శనివారం సిరికొండలో ఆవిష్కరించారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో నర్సయ్య మాట్లాడుతూ, మీజిల్స్ (తట్టు), రుబెల్లా వ్యాధులు వైరస్ ద్వారా సంభవిస్తాయన్నారు. వ్యాధి సోకినవారు దగ్గడం, తుమ్మడం ద్వారా వచ్చే తుంపర్లతో ఒకరినుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందన్నారు. తట్టు వ్యాధి కారణంగా అతిసార, న్యుమేనియా, నోటిపూత, చెవి, కళ్ల ఇన్ఫెక్షన్ రావడంతో అనారోగ్యం బారినపడతారన్నారు. కొన్నిసార్లు ప్రాణానికే ప్రమాదం సంభవిస్తుందన్నారు. ఈ నెల 17 నుంచి సెప్టెంబరు 25వ తేదీ వరకు ఎంఆర్ టీకాలను చిన్నారులకు తప్పనిసరిగా వేయించి వ్యాధులబారిన పడకుండా కాపాడుకోవాలని నర్సయ్య కోరారు. కార్యక్రమంలో చిన్న నర్సయ్య, గంగారెడ్డి, రాజు, లింగం, అనిల్, రవి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి యాత్రపై దాడి అమానుషం, అప్రజాస్వామికం

● సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ నాయకుడు కిషన్

ఏర్గట్ల(మోర్తాడ్): తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం సారథ్యంలో అమరుల స్ఫూర్తియాత్ర కామారెడ్డి జిల్లాలో ప్రవేశించిన యాత్రపై అడ్డంకులు సృష్టించడమే కాకుండా, బరితెగించిన టీఆర్ఎస్ గూండాలు దాడులు చేసి, విద్యార్థి, ప్రజాసంఘాల నాయకులను గాయపరచడాన్ని ఖండిస్తున్నామని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ కమిటీ నాయకుడు కిషన్ అన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలో న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ, ఎందరో పోరాటాలు జరిపి, అమరులై సాధించుకున్న స్వరాష్ట్రం, వారి ఆశయాల వెలుగులో ముందుకు సాగడం లేదన్నారు. ఇందులో భాగంగానే అమరుల స్ఫూర్తియాత్ర సాగిస్తున్న కోదండరాం తదితరులను అరెస్టు చేసి, కామారెడ్డి సభాస్థలంపై ప్రణాళికాబద్ధంగా దాడిచేయడం దురదష్టకరమన్నారు. ఇది ప్రజలు కోరుకున్న సామాజిక తెలంగాణ కాదని, కేసీఆర్ దొరల తెలంగాణ అన్నారు. ఉద్యమ కాలంలో తెలంగాణాకు వ్యతిరేకంగా నడిచినవారు స్వరాష్ట్రం వచ్చిన తరువాత అధికార టీఆర్ఎస్‌లో చేరి, తెలంగాణ ఉద్యమకారులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. బస్వాపూర్‌లో జరిగిన అక్రమ అరెస్టులు, దాడులను ఖండిస్తున్నామని, కోదండరాంపై దాడి అంటే యావత్తు తెలంగాణ సమాజంపై జరిగిన దాడి అని అన్నారు. కేసీఆర్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. స్ఫూర్తియాత్రకు పోలీసులు అనుమతి ఇచ్చి, తిరిగి అడ్డుకోవడం దారుణమన్నారు. శాంతియుతంగా యాత్రలు చేస్తున్నవారిపై లాఠీచార్జి, అరెస్టులు చేయడం ఈ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. తమ లోపాలు బయటపడతామేమోనన్న భయంతో ప్రభుత్వం యాత్రను అడ్డుకుంటుందని విమర్శించారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ రాక్షస పాలన కొనసాగిస్తుందని, ఎక్కడ తమ భాగోతం బయటపడుతుందోనని సీఎం కేసీఆర్ భయపడుతున్నారన్నారు. తమతోపాటు తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన వ్యక్తి మాట్లాడితే తమ ప్రభుత్వం కూలిపోతుందని సీఎం కేసీఆర్‌కు భయం పట్టుకుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి సబ్ డివిజన్ నాయకులు అశోక్, బాలయ్య, నారాయణ, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ చేరవేయాలి

● బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు యెండల



బీజేపీ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న యెండల

కమ్మర్‌పల్లి: కేంద్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలను ప్రతీ ఇంటికి చేరవేసే బాధ్యతను నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలని బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని హసాకొత్తూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన బీజేపీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు బూత్ స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి రుయ్యాడి రాజేశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సరసం చిన్నారెడ్డి, జిల్లా కార్యదర్శి బంగ్ల రమేష్, కన్వీనర్ మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన యువకులు కమలాకర్, కుందారపు శ్రీనివాస్, అవినాష్, అజయ్, దినేష్, శివ, రాకేష్, తయ్యబ్, రవి తదితరులు బీజేపీలో చేరగా, యెండల లక్ష్మీనారాయణ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

'బూత్‌స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి'

ఏర్గట్ల(మోర్తాడ్): మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ మండల శాఖ సమావేశం నిర్వహించారు. గడ్డం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతాపార్టీ జాతీయ, నిజామాబాద్ అర్బన్ మాజీ శాసనసభ్యుడు యెండల లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి తెలియజేశారు. ప్రతీ పథకంలో రాష్ట్రం వాటా, కేంద్రం వాటాల గురించి వివరించారు. గ్రామజ్యోతి కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం 13, 14వ ఆర్థిక సంఘం నిధులు మంజూరుచేసిందన్నారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న విద్యుచ్ఛక్తి నరేంద్ర మోదీ ఆలోచనలో భాగమని, దేశం మొత్తం 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలనే ఉద్దేశంతో అన్ని రాష్ట్రాలకు పవర్‌గ్రిడ్ అనుసంధానించడంతో ఈరోజు కరెంట్ వచ్చిందన్నారు. సొమ్ము కేంద్ర ప్రభుత్వానిది.. సోకు రాష్ట్ర ప్రభుత్వానిది అన్నట్టు ఉందన్నారు. బూత్‌స్థాయి కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగట్టాలని సూచించారు. బూత్‌స్థాయి నుంచే పార్టీని బలపరచాలన్నారు. బాల్కొండ నియోజకవర్గం ఇన్‌చార్జి రుయ్యాడి రాజేశ్వర్, జిల్లా కార్యదర్శి డమంకర్ శ్రీనివాస్, దళిత మోర్చా జిల్లా కార్యదర్శి భూమేశ్వర్, మండల ఇన్‌చార్జి మనోహర్‌రెడ్డి, మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడి మృతి

వేల్పూర్: మండల కేంద్రానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు బీ.సత్యనారాయణ (86) శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. బ్రిటిష్ పాలనలో స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటాల్లో సత్యనారాయణ చురుగ్గా పాల్గొన్నారు. గత కొంత కాలంగా ఈయన అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శనివారం రాత్రి ఆయన తుదిశ్వాస విడిచారు. ఇప్పటికీ ఆయనకు ప్రభుత్వపరంగా పింఛన్ వస్తోంది. ఆయన అంత్యక్రియలను గ్రామంలోనే జరిపే విధంగా ఏర్పాట్లుచేస్తున్నారు.

'జేఏసీ నాయకులపై దాడి తగదు'

జక్రాన్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాలు చేసి, రాష్ట్రాన్ని సాధించిన జేఏసీ నాయకులపై టీఆర్ఎస్ ప్రభుత్వం దాడిచేయించడం తగదని జక్రాన్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూర్యసురేష్ ఖండించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, అమరవీరుల స్ఫూర్తి యాత్రను పోలీసులు అడ్డుకుని, కోదండరాంను అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్య అన్నారు. జేఏసీ నాయకులపై టీఆర్ఎస్ ప్రభుత్వం దాడిచేయించడాన్ని ఆయన ఖండించారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి జేఏసీ నాయకులు, ప్రజలు, రైతులు తగు గుణపాఠం చెబుతారన్నారు. కాంగ్రెస్ పాలనలోనే అర్హులైన రైతులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత సోనియాగాంధీకే దక్కుతుందన్నారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్ల ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహార్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్క్‌లో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు

గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్‌కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నుర్గేవ్, సొనిటా అలిజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

పరుగుకు బోల్ట్ వీడ్కోలు



దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకొన్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకొన్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కు చెందిన షకీబుల్ హసన్‌ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పూజారా 3, కోహ్లి 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైటియాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

దుస్తులను ఉతకడానికి సబ్బు, పొడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

లిక్విడ్ డిటర్జెంట్స్



తక్కువగా ఉన్న తలసరి వినియోగం: అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా అంటే ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ద్రవరూప డిటర్జెంట్స్: మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పొడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

పాపులర్ / ఎకానమి ఉత్పత్తులు: ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

మధ్యస్థ ధర ఉత్పత్తులు: వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

ప్రీమియం ఉత్పత్తులు: వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతౌల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఉత్పత్తి 'లిక్విడ్ డిటర్జెంట్'. బార్ సబ్బులు, లిక్విడ్ & పొడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం: ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్లు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్లు చెప్పవచ్చు.

యంత్ర పరికరాలు:

- స్టెయిన్‌లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్
- వాటర్ ఫేజ్
- లిక్విడ్ పంప్
- వాటర్ చిల్లర్
- ఎయిర్ కంప్రెషర్
- వాటర్ హీటింగ్ సిస్టం
- సెమి ఆటోమెటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం
- షింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం
- ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

- పాలిమర్
- ఎఒఎస్
- యాసిడ్ స్లరి
- ఎస్ఎల్ఎస్
- ఎస్ఎల్ఇఎస్
- యూరియా
- ఫైన్ సాల్ట్
- కాస్టిక్ సోడా
- పర్ఫ్యూమ్స్
- కలర్స్

తయారీ విధానం: ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్ణీత నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్‌లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

మార్కెటింగ్: లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)

పరిశ్రమ వ్యయం: రూ.45 లక్షలు

How much did the member gain?



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these


2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days
(5) None of these

3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour

4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50
(5) None of these

5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question.
Pie-chart show the percentage distribution of number of students who likes different subject
Total number of students = 1800



6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these

7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these

8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these

9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15
(5) None of the above

10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these

11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM
(4) 01:45 PM (5) 01:35 PM

12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m

13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170

14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?
(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours

Answers With Explanation

1. (1) C.I – S.I $= P\left(\frac{R}{100}\right)^2$

$\Rightarrow 16 = P\times\left(\frac{10}{100}\right)^2$

$\Rightarrow$ P = ₹1600

When interest compounded half-yearly,

C.I = $1600\left[\left(1+\frac{5}{100}\right)^4-1\right]$

$= 1600 \times \left(\frac{194481}{160000}-1\right)$

$= 1600 \times \frac{34481}{160000}$ = ₹ 344.81

S.I = $\frac{1600\times2\times10}{100}$ = ₹ 320

∴ Required difference

= 344.81 – 320 = ₹ 24.81

2. (2) Nisha takes 25 days to complete the work.

Alka is 25% efficient than Nisha

So, she takes $25\times\frac{4}{5}$ = 25 days.

Let Alka x days to complete the work.

$\frac{x}{20}+5\left(\frac{1}{20}+\frac{1}{25}\right)=1$

$\Rightarrow \frac{x}{20}+5\times\frac{9}{100}=1$

$\Rightarrow \frac{x}{20}=1-\frac{9}{20}$

$\Rightarrow \frac{x}{20}=\frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be x hours.

$\frac{600}{x}-\frac{600}{x+\frac{1}{2}}=200$

$\Rightarrow \frac{600}{x}-\frac{1200}{2x+1}=200$

$\Rightarrow 2x^2+x-3=0$

$\Rightarrow 2x^2-2x+3x-3=0$

$\Rightarrow 2x(x-1)+3(x-1)=0$

$\Rightarrow (2x+3)(x-1)=0 \Rightarrow x=\frac{-3}{2}, 1$

Ignore the –ve vanue of x.

∴ Time = 1 hour

4. (4) Here, $\frac{\text{Wheat}}{\text{Oil}}=\frac{4}{9}$

$\frac{\text{Oil}}{\text{Tea}}=\frac{1.5}{14}=\frac{3}{28}$

$\frac{\text{Tea}}{\text{Coffee}}=\frac{5}{2}$

∴ Ratio of Wheat, Oil, Tea and Coffee

= 20 : 45 : 420 : 168

Cost of coffee per kg $=\frac{462}{11}$ = ₹ 42

∴ Cost of 2.5 kg wheat

$=\frac{42}{168}\times20\times2.5$ = ₹ 12.5

5. (5) Required probality

$=\frac{6c_1\times24c_1}{30c_2}+\frac{6c_2}{30c_2}$

$=\frac{6\times24}{435}+\frac{15}{435}=\frac{48}{145}$

(6-10) :

6. (1) No. of male who likes Physics

$=1800\times\frac{17}{100}\times\frac{7}{9}=238$

Total no. of students who like Chemistry $=1800\times\frac{23}{100}=414$

∴ Required % $=\left(\frac{238}{414}\times100\right)\%$

= 57.48% ≈ 57%

7. (2) Required total

$=1800\times\left(\frac{23+12+27}{100}\right)$

$=1800\times\frac{62}{100}=1116$

8. (2) Total no. of students who like English and Physics together

$=1800\times\left(\frac{27+17}{100}\right)=792$

Total no. of students who like Mathematics and Biology together

$=1800\times\left(\frac{13+12}{100}\right)=450$

∴ Required difference

= 792 – 450 = 342

9. (5) Required ratio

= 13 : 8

10. (3) No. of students who like Mathematics

$=1800\times\frac{13}{100}\times\frac{150}{100}$

= 351

No. of students who like Hindi

$=1800\times\frac{8}{100}\times\frac{75}{100}=108$

∴ Required total

= 351 + 108 = 459

11. (2) Let both trains meet t hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours

Distence travelled by first train

$=150t$ km

Distance travelled by second train

$=200(t-3)$ km

ATQ,

Total distance covered = 2375 km

$\Rightarrow 150t+200(t-3)=2375$

$\Rightarrow 350t=2375+600$

$\Rightarrow 350t=2975$

$\Rightarrow t=8.5$ hours

∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours

= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell $=2\pi r=\pi d$

The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.

∴ Distance travelled in one revolution

$=\frac{7700}{3500}=\frac{11}{5}$ m.

$\Rightarrow \pi d=\frac{11}{5}$

$\Rightarrow \frac{22}{7}\times d=\frac{11}{5}$

$\Rightarrow d=0.7$ m

We need to double the distance covered in 3500 revolution.

∴ Distance covered in one revolution should be doubled.

∴ New diameter of wheel should be 2 × 0.7 = 1.4 m.

13. (2) M.P of an article = ₹ 50,000

Discount given = 5% on M.P

∴ S. P $=50000\times\frac{95}{100}$

= ₹ 47,500

S.P of members

$=47{,}500\times\frac{85}{100}$ = ₹40,375

and additional discount for cash payment

$=40{,}375\times\frac{97}{100}$

= ₹ 39,163.75

∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour

$=\left(\frac{1}{6}+\frac{1}{10}\right)=\frac{4}{15}$

The part of tank filled by pipe B and C in 1 hour

$=\left(\frac{1}{10}+\frac{1}{15}\right)=\frac{1}{6}$

So, the part of tank filled up in 2 hrs

$=\frac{4}{15}+\frac{1}{6}=\frac{13}{30}$

Then, in 4 hours $=2\times\frac{13}{30}$

$=\frac{13}{15}$

∴ Empty part $=1-\frac{13}{15}=\frac{2}{15}$

So, the empty part of tank will be filled up by pipe A and B.

∴ Required time $=\left(\frac{2}{15}\times\frac{15}{4}\right)$

$=\frac{1}{2}$ hours

∴ Total time taken $=4+\frac{1}{2}=4+\frac{1}{2}$ hours

ఉద్యోగాలు

ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.

మొత్తం ఖాళీలు: 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)

అర్హత: డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.

వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా

ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు: ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.

టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.

టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.

పరీక్ష ఫీజు: రూ.100

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2

వెబ్‌సైట్: www.mha.nic.in

అడ్మిషన్స్

తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.

కోర్సు కాలవ్యవధి: మూడేళ్లు

గవర్నమెంట్ సంస్థలు - సీట్లు: ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32

ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.

అర్హత: 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా

గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 18

ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: అక్టోబరు 7

క్లాసులు ప్రారంభం: అక్టోబరు 21 నుంచి

రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200

రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28

ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4

వెబ్‌సైట్: http://dme.telangana.gov.in

పీఆర్టీయూలో ఎన్నికల లొల్లి

◆ నేడు నిజామాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం

నిజామాబాద్ అర్బన్: ప్రధాన ఉపాధ్యాయ సంఘం పీఆర్టీయూలో ఎన్నికల వేడి రాజుకుంది. అభ్యర్థులు ఎవరికి వారే తమ వ్యూహాలకు పదునుపెడుతున్నారు. ప్రధాన ఉపాధ్యాయ సంఘం కావడం అధికారుల వద్ద పలుకుబడి ఉండటంతో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవుల కోసం అభ్యర్థులు పోటీపడుతున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు ఇల్తెపు శంకర్, ప్రధాన కార్యదర్శి కమలాకర్‌రావుతో పాటు మోహన్‌రెడ్డి, జలందర్‌లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పదవీ కోసం పోటీపడుతున్నారు. గతంలో రాష్ట్ర నాయకులు నిర్ణయించిన మేరకు అభ్యర్థులు పోటీపడే సంస్కృతికి బదులు ఈ ఎన్నికలో ఎవరికి వారే పోటీకి సై అంటుండటంతో సాధారణ ఎన్నికలను తలపిస్తున్నాయి. ఇప్పటికే పోటీపడుతున్న అభ్యర్థులు విందు రాజకీయా లను మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. ఉపాధ్యాయులు గ్రూపుల వారిగా విడిపోయి మంతనాలు సాగిస్తున్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో జిల్లా సర్వసభ్య సమావేశం జరుగనుంది. ఈ స మావేశానికి రాష్ట్ర నాయకులు సర్వోత్తంరెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఎమ్మెల్సీలు జనార్దన్‌రెడ్డి, రవీందర్, మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డిలు హాజరుకానున్నారు.

పోటాపోటీ..

గతంలో జరిగిన ఎన్నికల్లో రెండు పర్యాయాలు అధ్యక్ష, కార్యదర్శులుగా పనిచేసిన శంకర్, కమలాకర్‌రావులు అధ్యక్ష పదవీ కోసం పోటీపడుతుండటంతో పీఆర్‌టీయూ ఎన్నికలు ఉత్కంఠత రేపుతున్నాయి. గతంలో రహస్య ఒప్పందం ద్వారా ఒకరు అధ్యక్షుడిగా ఉండి మరోకరు ప్రధాన అధ్యక్షుడిగా పని చే శారు. ఈసారి సైతం అలాగే జరుగుతుందని ఆశించినప్ప టికీ ఇద్దరు పోటీకి సై అంటుండటంతో ఎన్నిక అనివార్యం కా నుంది. ప్రధాన కార్యదర్శి పదవీ కోసం మోహన్‌రెడ్డి, జల ందర్‌లు పోటీపడుతున్నారు. ప్యానల్ కాకుండా వ్యక్తిగతంగా ఎవరికి వారే పోటీ చేస్తుండటంతో ఎవరు గెలుస్తారోనన్న ఆసక్తి నెలకొంది. సామాజిక వర్గాల వారీగా ఉపాధ్యాయులు విడిపోయినట్లు తెలుస్తోంది. పాతవారే మళ్లీ పోటీ చేయనుండటంతో ఒక వర్గం వారికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నట్లు తెలుస్తోంది.

యువతకు తెలంగాణ చరిత్రను తెలియజేయడానికే కవితాంజలి



మాట్లాడుతున్న ఎంపీ కవిత



కవులను సన్మానిస్తున్న ఎంపీ

నిజామాబాద్ కల్చరల్: నేటి యువతకు తెలంగాణ చరిత్రను తెలియజేయడంలో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా కాలోజీ యాదిలో కవింతాజలి కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్టు నిజామాబాద్ ఎంపీ కవిత అన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కవి సమ్మేళన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ జాగృతి ప్రభుత్వ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ మరోవైపు తెలంగాణ యాస అస్థిత్వాన్ని కాపాడే బాధ్యతను తీసుకుందని అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని కవులు, కళాకారులు తమ కలాలు, గళాలలతో ముందుకు నడిపారని గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కొందరు బతుకమ్మ పాటలు, ఆటలు ఎందుకని ప్రశ్నించడం శోచనీయమన్నారు. మరుగునపడిపోతున్న ప్రతీ కళకు తిరిగి పూర్వవైభవాన్ని తెచ్చేందుకే తెలంగాణ జాగృతి పలు కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. సురవరం ప్రతాపరెడ్డి మొదలుకొని ఎందరో కవులు తమ కవితలతో ప్రజలను అలరించడమేకాక ప్రజలను చైతన్యపరిచారని అన్నారు. నాటి కవులంతా సురవరం తోవలోనే నడిచి తమ కవితా వైభవాన్ని చాటారని అన్నారు. తెలంగాణ జాగృతి యువతకోసం ఉద్యోగ కల్పనతోపాటు తెలంగాణ నుడికారాన్ని పరిచయం చేయడం సంతోషాన్ని కలిగించిందన్నారు. రానున్న రోజుల్లో అనేక భాషలు మరుగునపడిపోతున్నాయని ఇటీవలే ఒక పత్రికలో వార్త వచ్చిందని, అందులో తెలంగాణ భాష మరుగునపడిపోకుండా ఉద్యమంలా భాషను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలుగు సాహిత్య అకాడమీ ఏర్పరచుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం తెలంగాణ యాసతో ఒక నిఘంటువును రూపొందించే చర్యలు చేపట్టిందని అన్నారు. అనంతరం తెలుగు విశ్వవిద్యాలయం ఉప సంచాలకులు ఎస్వీ సత్యనారాయణ మాట్లాడుతూ.. కవి హృదయాన్ని ఎవరూ పసిగట్టలేరన్నారు. కవి అనుభవపూర్వకంతోనే కవితకు ఒక రూపం వస్తుందని అన్నారు. రెండు మెట్లతోనే కవి కవిత్వాన్ని రాయగలరని, అందులో ఒకటి అపారమైన అనుభవం, మరొకటి విజ్ఞానం అన్నారు. కవులు తమ కవిత్వాలను వేదికపై వినిపించేటప్పుడు ఒక కోణంలో, పుస్తకరూపం దాల్చినపుడు మరో కోణంలో రాయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వినిపించిన కవితలు సభలో నవ్వులు పూయించాయి. నగర మేయర్ ఆకుల సుజాత మాట్లాడుతూ జాగృతి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీనాచారి మాట్లాడుతూ జాగృతి ఆధ్వర్యంలో తెలంగాణలోని 31 జిల్లాల్లో ఏర్పాటు చేస్తున్న కవి సమ్మేళనంతో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించబోతోందన్నారు. అనంతరం కార్యక్రమంలో 130 మందికిపైగా కవులు తమ కవితలను వినిపించారు. ఈ కార్యక్రమంలో నెడ్‌క్యాప్ ఛైర్మన్ అలీం, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి, కార్పొరేటర్‌లు, కవులు సాహితీ అభిమానులు పాల్గొన్నారు.

● కవి సమ్మేళనంలో ఎంపీ కల్వకుంట్ల కవిత

భక్తిశ్రద్ధలతో శీలాతీర్థ వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు



పల్లకీ ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

జక్రాన్‌పల్లి : మండలంలోని తొర్లికొండ గ్రామంలో గల శ్రీ శీలాతీర్థ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో త్రిదండి చిన్నజీయర్ స్వామి శిష్యుడి త్రిదండి దేవానంద స్వామి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి గ్రామంలో స్వామివారి పల్లకీని దేవానంద స్వామి, భక్తులు ఊరేగించారు. అనంతరం ఆలయంలో దేవానంద స్వామి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు భక్తి ప్రవచనాలు చేశారు. మానవులు భక్తి మార్గంలో నడిచి దేవుళ్లను పూజించినప్పుడే కోరుకున్న కోరికలు తీరుతాయన్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజలను చేశారు. అనంతరం ఆలయం వద్ద భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, ఎంపీటీసీ రాజశేఖర్, ఉప సర్పంచ్ భాస్కర్, ఆలయ కమిటీ ఛైర్మన్ శేఖర్‌గౌడ్, వీడీసీ ఛైర్మన్ జానకిరాం, ఆలయ కమిటీ, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న హుస్సేన్

నిజామాబాద్ కల్చరల్ : ప్రతియేటా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో సేవలందించినందుకు త్రిల్లర్ ఆర్ట్స్ అందించే ఉత్తమ సేవా పురస్కారాన్ని 2017కు రైల్వే మేయిల్ సర్వీస్‌లో సబ్ రికార్డ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న షేక్ హుస్సేన్‌కు ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. శనివారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో త్రిల్లర్ ఆర్ట్స్ కార్యదర్శి మాకునూరి పురుషోత్తమ చార్యులు షేక్ హుస్సేన్‌ను ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేశారు. మిమిక్రీ కళాకారులు జాదు రంగనాథ్ ఆధ్వర్యంలో శాలువా మెమోంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండి దావూద్, క్రిష్ణ, శ్రీనివాస్, నాగయ్య, లక్ష్మన్, తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న దృశ్యం

పాలిటెక్నిక్ కళాశాలకు రాష్ట్ర స్థాయి హరితమిత్ర అవార్డు



హరిత వనంగా చెట్లతో పాలిటెక్నిక్ మైదానం

హరితహారంలో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు సక్రమంగా నిర్వహించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతిష్ఠాత్మక హరితమిత్ర అవార్డుకు జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ బాలుర కళాశాల ఎంపికైంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డును శనివారం ప్రకటించింది. ఈ అవార్డుతో పాటు నగదును ఈనెల 15న హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య వేడుకలో ముఖ్యమంత్రి కేసీఆర్ కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేయనున్నారు. మొదటి విడత హరితహారంలో భాగంగా కళాశాలలో నాటిన మొక్కలను కాపాడటంలో కళాశాల యాజమాన్యంతో పాటు వాకర్స్, పలువురు రిటైర్డ్ ఉద్యోగులు కీలకపాత్ర పోషించారు. సుమారు వెయ్యికి పైగా మొక్కలను నిత్యం నీరుపోస్తు కాపాడారు. వీరి శ్రమను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయి హరితమిత్ర అవార్డుకు ఎంపిక చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. - నిజామాబాబాద్ అర్బన్

●●● ప్రాజెక్టుల సమాచారం ●●●

	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,055.00	90.31	9.287	0	50
నిజాంసాగర్	1,405.00	1,380.10	17.5	1.310	0	0



బంగారం ధరలు

బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,700
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,300
వెండి	10 గ్రాములకు	రూ. 410

సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్ : జయ జానకి నాయక 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : లై - 11.15, 2.15, 6.15, 9.15
నటరాజ్ : నేనే రాజు నేనే మంత్రి - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఫిదా - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : నక్షత్రం - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : గౌతమ్‌నంద - 11.15, 2.15, 6.15, 9.15
తిరుమల : టాయిలెట్ (హిందీ) - 11.15, 2.15, 6.15, 9.15

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్
స్క్రీన్ 1 - జయ జానకి నాయక - 10.40, 04.30, 7.20.
నేనే రాజు నేనే మంత్రి -1.30, 10.30.
స్క్రీన్ 2 - నేనే రాజు నేనే మంత్రి - 10.40, 07.25
జయ జానకి నాయక - 01.35.
ఫిదా - 04.30, 10.25.
స్క్రీన్ 3 - లై - 10.45, 1.25, 4.20, 7.20, 10.20.

హిందూ సంప్రదాయంలో మాతృశక్తికి ఎంతో విశిష్టత

నిజామాబాద్ కల్చరల్: హిందూ సంప్రదాయంలో చిన్నప్పటి నుంచి సేవలందిస్తూ మంచి విద్యా బుద్దులు అందించే శక్తి మాతృశక్తికి ఉందని బ్రహ్మానంద సరస్వతీ అన్నారు. ఆర్యసమాజ్‌లో జరుగుతున్న వర్షేష్టి యాగం సందర్భంగా ఏర్పాటు చేసిన దివ్య మానవ నిర్మాణ ప్రవచన కార్యక్రమంలో ఆయన ప్రవచించారు. మాతృమూర్తికి భారతదేశంలో ప్రత్యేకస్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యసమాజ్ అధ్యక్షుడు ధనాల కోటి వెంకట నర్సయ్య, ఆచార్య నరేంద్ర, వేదమిత్ర తిరుమల దయానంద్, తులసిదాస్, గౌతంకుమార్, ముక్కా వినోద్‌కుమార్‌గుప్త, తలసీదాస్, శ్రీనివాస్, శ్రావణ్ గుప్త, ప్రణవ్‌కుమార్ పాల్గొన్నారు.

'మానవుడే.. మహనీయుడు'

పెద్దబజార్: మానవుడే.. మహనీయుడు అనే లోకోక్తికిని నిజం చేస్తామని సర్వజన సంక్షేమ మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశికళ గోవర్దన్ అన్నారు. శనివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానవత్వం విస్మరించిన నానాటి మనుషులకు మానవత్వాన్ని, ప్రేమతత్వాన్ని ఈ సంస్థ ద్వారా తెలియపరుస్తానని, ప్రకృతిపై పంచభూతాలపై పరమాత్ముడిపై ప్రత్యక్ష దైవాలైనటువంటి నా తల్లి దండ్రులపై ప్రమాణం చేస్తున్నానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రాజ్‌కుమార్ సుభేదార్, అదితరులు పాల్గొన్నారు.

నగరంలో వ్యక్తి అదృశ్యం


ప్రవీణ్‌కుమార్

ఖిల్లా: నగరంలోని దుబ్బకు చెందిన తీపిరిశెట్టి ప్రవీణ్‌కుమార్ అనే వ్యక్తి ఈ నెల 4 నుంచి కనిపించడం లేదని ఆయన సతీమణి నవత పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కొత్తగంజ్‌లో కమీషన్ ఏజెంటుగా వ్యవహరిస్తూ రైతుల వద్ద నుంచి విత్తనాలు సేకరించేవాడు. ఈ క్రమంలోనే వివిధ గ్రామాలకు తిరిగే ప్రవీణ్‌కుమార్ 4వ తేదీ నాడు ఇంటి నుంచి బయలుదేరి ఇప్పటివరకు ఇంటికి చేరుకోకపోవడంతో ఆయన సతీమణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు మూడో టౌన్ ఎస్సై శ్రీహరి తెలిపారు. ఆచూకీ కోసం 9440795416కు సంప్రదించాలని ఆయన సూచించారు.

దళితులకు పూర్తిస్థాయి ప్రభుత్వ ఫలాలు

◆ ఎస్సీ కార్పొరేషన్ ఎండీ లచ్చిరాం


మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ ఎండీ వీసీ లచ్చిరాం

ఖిల్లా: దళితుల అభివృద్ధికి పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఎస్సీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, వైద్య చైర్మన్ లచ్చిరాం అన్నారు. శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన ఆర్ అండ్ బీ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. దళితులకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా మూడెకరాల భూమిని అర్హులైన లబ్ధిదారులకు అందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుకోసం ప్రభుత్వం మూడు ప్రధాన అంశాలతో వారికి జీవనోపాధి కల్పిస్తుందన్నారు. ఉపాధి లేని వారికి సబ్సిడీపై రుణా లు ఇచ్చి ఆర్థికంగా అభివృద్ధి పర్చ డానికి ఎస్సీ కార్పొ రేషన్ ద్వారా రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో 2014 నుంచి 2017 వరకు 1500 మంది లబ్ధిదారులకు జీవనోపాధి కల్పించామన్నారు. రూ.2లక్షల నుంచి రూ.12లక్షల వరకు 60 శాతం సబ్సి డీపై 335 మందికి రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. 2016-17 లో రూ.6కోట్ల రుణాలు, 2014-15లో రూ.8 కోట్లు సబ్సిడీ రుణాలు ఇచ్చామన్నారు. 2017-18 సంవత్సరానికి గాను రూ.17 కోట్ల వరకు సబ్సిడీ రుణాలు ఇచ్చేందుకు అంచనా వేశామన్నారు. అలాగే గుడుంబా పునరావాసులకు 2లక్షల ఆర్థికసహాయం చేసి జీవ నోపాధి కల్పించామన్నారు. ఎక్సైజ్ శాఖ ఆరుగురిని అర్హులుగా గుర్తించామన్నారు. అందులో నలుగురికి రుణ సదుపాయం కల్పించామన్నారు. వీరితో పాటు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ ఉన్నారు.

'రేపు శ్రీకృష్ణ జన్మాష్టమిని ఘనంగా నిర్వహించాలి'

పెద్దబజార్: భక్తి వేదాంత ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని సింధీ భవన్‌లో ఉదయం 4.30 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు శ్రీ కృష్ణ జన్మాష్టమి ఘనంగా నిర్వహించాలని భక్తి వేదాంత ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు సుందరనంద దాస్ అన్నారు. శనివారం నగరంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14న ఉదయం 4.30గంటలకు మంగళ హారతి, ఉదయం 7.30కి మహానగర సంకీర్తన, ఉదయం 9 గంటలకు మహా అభిషేకం, ఉదయం 10.30 గంటలకు ప్రవచనం, ఉదయం 11కు సాంస్కృతిక కార్యక్రమాలు (శ్రీకృష్ణలీలలు) మధ్యాహ్నం 12 గంటలకు మహా హారతి, ప్రసాద వితరణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో రఘుపతి, గోపి, రాధాకిషన్, వర్మ, రాములు, వెంకటేశ్, మారుతి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలని డీఈవోకు సర్పంచ్ వినతి

డిచ్‌పల్లి: ఇందల్వాయి గ్రామంలో ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్, తెలుగు బోధించే ఉపాధ్యాయులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంటనే నియమించాలని జిల్లా విద్యాశాఖ అధికారి నాంపల్లి రాజేష్‌కు సర్పంచ్ పాశం కుమార్ వివరించారు. త మ పాఠశాలలో పనిచేసే ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు రమేష్‌కు మానవతాసదన్ బాధ్యతలు అప్పగించారని, తెలుగు ఉపాధ్యాయుడు ఇటీవలే ఉద్యోగ విరమణ చేశారని దీంతో ఇద్దరు ఉపాధ్యాయులు లేక బోధన అస్తవ్యస్తంగా మారిందని సర్పంచ్ పేర్కొన్నారు. త్వరలోనే ఉపాధ్యాయుల భర్తీకి చర్యలు తీసుకుంటానని డీఈవో హామీ ఇచ్చారు.

ఇంటర్వ్యూ

మాధవనగర్ సొసైటీకి త్వరలో 'ఏ'గ్రేడ్



ప్రమోద్ కుమార్, సొసైటీ అధ్యక్షుడు, మాధవనగర్

ఆంధ్రజ్యోతి: మాధవనగర్ సొసైటీలో ఎంతమంది సభ్యులున్నారు?

సొసైటీ అధ్యక్షుడు: మాధవనగర్ సొసైటీలో 1800 మంది సభ్యులున్నారు.

ఆంధ్రజ్యోతి: మీ పరిధిలో ఎన్ని సెంటర్లు ఉన్నాయి

సొసైటీ అధ్యక్షుడు: ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం, మాధవనగర్‌తో పాటు పాంగ్రాలో ఒక సొసైటీ ఉంది.

ఆంధ్రజ్యోతి: సొసైటీలో 2017-18కి ఎంత ఆదాయం ఎంత?

సొసైటీ అధ్యక్షుడు: 2 కోట్ల రూపాయలు

ఆంధ్రజ్యోతి: ప్రభుత్వం సొసైటీలకు ఇచ్చిన గ్రేడ్స్‌లో మీకు ఎలాంటి గ్రేడ్ వచ్చింది?

సొసైటీ అధ్యక్షుడు: సొసైటీలో రైతులకు ఇచ్చే రుణాలు, సౌకర్యాలను బట్టి ప్రభుత్వం గ్రేడ్స్ ఇస్తుంది. గతంలో మాకు 'బి' గ్రేడ్ వచ్చింది. ఈ సారి 'ఏ' గ్రేడ్ వస్తుందని ఆశిస్తున్నాం. ఆడిట్ పూర్తయింది.

ఆంధ్రజ్యోతి: రబీ సీజన్‌లో మీ సొసైటీ ద్వారా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం సేకరించారు?

సొసైటీ అధ్యక్షుడు: రబీ సీజన్‌లో 3,600 క్వింటాళ్ల ధాన్యం సేకరించాం. తద్వారా సొసైటీకి రూ. 12 లక్షలు ఆదాయం సమకూరింది.

ఆంధ్రజ్యోతి: ఎంత మంది రైతులు మీకు ధాన్యం విక్రయించారు?

సొసైటీ అధ్యక్షుడు: దాదాపు 380 మంది రైతులు మా సొసైటీలో ధాన్యం అమ్మారు.

ఆంధ్రజ్యోతి: మీకు వచ్చిన ఆదాయాన్ని దేనికోసం వెచ్చిస్తున్నారు?

సొసైటీ అధ్యక్షుడు: సిబ్బంది వేతనాలు పోగా మిగిలిన వాటితో ఎరువులను కొనుగోలు చేశాం.

ఆంధ్రజ్యోతి: మీ వద్ద ఎలాంటి ఎరువులు అందుబాటులో ఉన్నాయి?

సొసైటీ అధ్యక్షుడు: ఇఫ్కో (12:32:16), గ్రోమోర్ (20:20:013), డీఏ పీ, క్రిబ్‌కో యూరియా, పొటాషియంలు రైతులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: మీ సొసైటీ పరిధిలో ఎంత మంది రైతులకు ఎన్ని కోట్ల రుణాలు ఇచ్చారు? వారికి రుణమాఫీ వచ్చిందా?

సొసైటీ అధ్యక్షుడు: ఇప్పటివరకు 180 మంది రైతులకు దాదాపు 2 కోట్ల రూపాయలు లోన్ల రూపంలో ఇచ్చాం. వారిలో రూ.79 లక్షలు రుణమాఫీ వచ్చింది. వారి వారి ఖాతాల్లో జమ అయ్యింది.

- నిజామాబాద్ రూరల్

ఈజీఎస్ పనులను పరిశీలించిన కేంద్ర బృందం

నిజామాబాద్ రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన ఈజీఎస్ పనులను కేంద్ర బృందం తనిఖీలు జరిపారు. శనివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం వరకు కేంద్ర సభ్యుల బృందం ప్రహ్లాద్‌సింగ్, ఎస్‌బీ శర్మ నేతృత్వంలో నిజామాబాద్ రూరల్, మోపాల్ మండలాల్లో ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ముందుగా ఉపాధి హామీ పనులు, పంచాయతీ రాజ్ పనుల వివరాల రికార్డులను ఎంపీడీవో కార్యాలయంలో క్షుణ్ణంగా పరిశీలించారు. మండలంలోని తిర్మన్‌పల్లి, కొండూరులోని గ్రామ పంచాయతీ భవనం, మహిళా భవనం, మహిళా శిక్షణ కేంద్రంతో పాటు తిర్మన్‌పల్లి, గుండారం గ్రామాల్లో హరితహారం కార్యక్రమం కింద చేపట్టిన పనులు మొక్కలకు గుంతలు తీయడం, శ్మశాన వాటిక నిర్మాణం, పశువుల కోసం నీటి తొట్టెల నిర్మాణం వంటి పనులు పరిశీలించారు. మోపాల్ మండలంలో మంచిప్పలో సీసీ రోడ్లు, ముదక్‌పల్లిలో పాంపండ్, హరితహారంలో చేపట్టిన పనులు పరిశీలించినట్లు ఏపీవో డి. పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ వెంకటేశ్వర్లు, అడిషనల్ పీడీ రాధాకిషన్, ఎంపీడీవో సంజీవ్, ఏపీవో డి.పద్మ, ఈవో పీఆర్డీ సుబ్రహ్మణ్యం, టెక్నికల్ అసిస్టెంట్లు ఉమేష్, ప్రభాకర్, గంగాధర్, సెక్రటరీ రమణ తదితరులు పాల్గొన్నారు.



ఈజీఎస్ పనులు పరిశీలిస్తున్న కేంద్ర బృందం

ఉపాధి హామీ రికార్డులను పరిశీలించిన కేంద్ర తనిఖీ బృందం

మోపాల్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల రికార్డులను శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో కేంద్ర ఉపాధి హామీ తనిఖీ బృందం తనిఖీ చేశారు. మండలంలోని ముందక్‌పల్లి, మంచిప్ప గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పనుల రికార్డులను విస్తృతంగా తనిఖీ చేశారు. తనిఖీ చేసిన వారిలో పౌలత్ సింగ్, ఎస్‌బీ శర్మ, అధికారులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ గోపి

కాంగ్రెస్‌తో కుమ్మక్కైన కోదండరాం

- ఎంపీపీ ఇమ్మడి గోపి

ధర్పల్లి: ప్రొఫెసర్ కోదండరాం కాంగ్రెస్‌తో కుమ్మక్కై ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీపీ ఇమ్మడి గోపి అన్నారు. శనివారం లింగాపూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భిక్నూర్‌లో కోదండరాంను రైతులు, గ్రామ ప్రజలు అడ్డుకున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. కేసీఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టాడని కోదండరాం ప్రభుత్వంపై వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ కోసం అమరులైన వారికి 10లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఎంపీపీ అన్నారు. కోదండరాం యాత్రను టీఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారని అనడంలో ఎలాంటి వాస్తవం లేదని ఆయన కొట్టిపారేశారు. కోదండరాం ఇలాంటి చర్యలు మానకుంటే ప్రజలే బుద్ధిచెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో గౌరారం సర్పంచ్ ఇమ్మడి లక్ష్మీ ఉన్నారు.

యువత క్రీడాపోటీల్లో రాణించాలి

◆ బీజేపీ రూరల్ ఇన్‌చార్జి గడ్డం ఆనంద్‌రెడ్డి

డిచ్‌పల్లి: యువత చెడు మార్గాలకు దూరంగా ఉంటూ మంచి మార్గంతో ముందుకు సాగి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలను గ్రామీణ ప్రజలకు వివరించాలని బీజేపీ రూరల్ ఇన్‌చార్జి గడ్డం ఆనంద్‌రెడ్డి అన్నారు. రెండు రోజుల పాటు మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో దీన్‌దయాల్ ఉపాధ్యాయ క్రీడా పోటీలను తొలిరోజు ఆనంద్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా యువత డ్రగ్స్ మాఫియా మత్తు పదార్థాలకు బానిస కాకుండా వివేకానందుని బాటలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రం లోని నరేంద్రమోదీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించి రాబోయే రోజుల్లో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో బీజేపీ అభ్యర్థుల విజయం కోసం కలిసికట్టుగా నడుం బిగించాలన్నారు. క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయని క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓటమిని గెలుపుగా స్వీకరించి ప్రతి క్రీడాకారుడు ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు మేక బాగారెడ్డి, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, నియోజకవర్గ పార్టీ ప్రతినిధులు కేపీరెడ్డి యాదవ్, ఇందల్వాయి అధ్యక్షుడు రాజన్న, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లను కాపాడుకునే బాధ్యత రైతులదే

◆ ఎస్సై నరేందర్‌రెడ్డి

డిచ్‌పల్లి: బర్దీపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఆరెపల్లి, బర్దీపూర్, ధర్మారం, మెంట్రాజ్‌పల్లి, కేశాపూర్, అమృతాపూర్ గ్రామాల రైతులు ఇటీవల ట్రాన్స్‌ఫార్మర్ల ధ్వంసాలు అధికమవుతున్న కారణంగా దొంగల బారి నుంచి ట్రాన్స్‌ఫార్మర్లను కాపాడుకునేందుకు రైతులే రాత్రి వేళల్లో గస్తీ తిరగాలని ఇందుకు పోలీసుల సహకారం ఉంటుందని ఎస్సై నరేందర్‌రెడ్డి సూచించారు. శనివారం మండలంలోని బర్దీపూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని రైతులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కేవలం నెల రోజుల కాలంలోనే 18 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు దొంగలు ధ్వంసం చేసి కాపర్‌వైర్లను ఎత్తుకెళ్లిన విషయం తెలుసుకొని ఎస్సై రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను రాత్రివేళల్లో కాపాడుకుంటేనే పంటలకు సరఫరా ఉంటుందని లేనిచో పంటలకు నష్టం వాటిల్లుతుందని ఇందుకు రైతులు కూడా సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ధర్మారం ఉపసర్పంచ్ ఎడవెల్లి సోమనాథ్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈదర పిచ్చేశ్వర్‌రావు, ఈగ నారాయణరెడ్డి, నీరడిపద్మారావు, గోపి పాల్గొన్నారు.

'పిల్లలకు మీజిల్స్-రుబెల్లా వ్యాధి నివారణ టీకాలను వేయించాలి'

సిరికొండ : తొమ్మిదేళ్ల వయస్సు ఉండి 15 ఏళ్ల వయస్సు లోపు పిల్లలందరికీ మీజిల్స్(తట్టు),రుబెల్లా వ్యాధి నివారణకు ఎంఆర్ టీకాలను తప్పనిసరిగా వేయించాలని సత్యశోధక్ ఎడ్యూకేషన్ సొసైటీ అధ్యక్షుడు ఆర్.నర్సయ్య తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. సొసైటీ ఆధ్వర్యంలో ముద్రించిన పోస్టర్లు, కరపత్రాలను శనివారం సిరికొండలో ఆవిష్కరించారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో నర్సయ్య మాట్లాడుతూ మీజిల్స్(తట్టు)రుబెల్లా వ్యాధులు వైరస్ ద్వారా సోకుతుందన్నారు. వ్యాధి సోకిన వారు దగ్గడం,తుమ్మడం ద్వారా వచ్చే తుంపర్లతో ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందన్నారు.తట్టు వ్యాధి వలన అతిసారా, న్యూమోనియా, నోటిపూత, చెవి, కళ్ల ఇన్‌ఫెక్షన్ రావడంతో అనారోగ్యం బారిన పడుతారని ఆయన చెప్పారు. కొన్నిసార్లు ప్రాణానికే ప్రమాదం ఉండవచ్చని వైద్యులు చెపుతారని ఆయన అన్నారు. ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 25 వరకు ఎం.ఆర్.టీకాలను తమ చిన్నారులకు తప్పనిసరిగా వేయించి వ్యాధుల బారిన పడకుండ కాపాడుకోవాలని నర్సయ్య కోరారు. కార్యక్రమంలో చిన్న నర్సయ్య, గంగారెడ్డి, రాజు, లింగం, అనిల్, రవి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

సిరికొండ: విద్యుత్ ఘాతానికి పాడి గేదె మృతి చెందింది. సిరికొండ మండలం కొండూర్ గ్రామానికి చెందిన దుమాల నారాయణ రెడ్డికి చెందిన పాడి గేదె మేత కోసం వాల్గోట్ శివారుకు మిగిలిన గేదెలతో వెళ్లింది. 11కేవీ వైరు తెగిపడి గేదె అక్కడిక్కడే మృతిచెందింది. దీని విలువ సుమారు రూ.45 వేలు ఉంటుందని రైతులు చెప్పారు. గేదె మృతిచెందడంతో బాధిత కుటుంబం రోదిస్తుంది. విద్యుత్ శాఖ వారు పరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధిత రైతు దుమాల నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

టోల్‌గేట్ వద్ద పోలీసుల పికెటింగ్

డిచ్‌పల్లి: తెలంగాణ జేఏసీ అధ్యక్షుడు కోదండరాం శనివారం తెలంగాణ విశ్వవిద్యాలయానికి వస్తున్న విషయం తెలుసుకొని పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిచ్‌పల్లి సీఐ తిరుపతి ఆధ్వర్యంలో ఇందల్వాయి జాతీయ రహదారిపై టోల్‌గేట్ వద్ద భారీగా పోలీసులను పికెటింగ్ ఏర్పాటు చేయించారు. కోదండరాం యాత్రను కామారెడ్డిలో శుక్రవారం పోలీసులు అడ్డుకొని హైదరాబాద్ పంపిన విషయం తెలిసిందే. దీంతో మరోసారి జాతీయ రహదారిపై జేఏసీ నాయకులు ఆందోళనకు పూనుకునే అవకాశం ఉందనే ఉద్దేశంతో ఈ పికెటింగ్ ఏర్పాటు చేయించినట్లు తెలుస్తుంది. ఏదిఏమైనా జాతీయ రహదారిపై పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయడం అనుమానాలకు తావిస్తుంది.



టోల్‌గేట్ వద్ద పోలీసుల పికెటింగ్

ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు

నిజామాబాద్ రూరల్: మండలంలోని పాంగ్రా గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో క్యాంపస్ కోలాహలంగా మారింది. కృష్ణుడు, గోపికలతో కలిసి విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. శ్రీకృష్ణుని లీలలపై విద్యార్థులు గీతాలు ఆలపించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం కోలాహలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ఇన్‌చార్జి భగవాన్ రెడ్డి, ప్రిన్సిపాల్ యూన్సీరాణి, ఉపాధ్యాయులు, పీటీ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

జేఏసీ నాయకులపై దాడిచేయడం తగదు

- ఖండించిన కాంగ్రెస్ నాయకులు

జక్రాన్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాలు చేసి రాష్ట్రాన్ని సాధించిన జేఏసీ నాయకులపై టీఆర్ఎస్ ప్రభుత్వం దాడి చేయించడం తగదని జక్రాన్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూర్య సురేష్ ఖండించారు. శనివారం సూర్య సురేష్ విలేకరులతో మాట్లాడుతూ అమర వీరుల స్ఫూర్తి యాత్రను పోలీసులు అడ్డుకుని కోదండరాంను అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్య అని అన్నారు. జేఏసీ నాయకులపై టీఆర్ఎస్ ప్రభుత్వం దాడిచేయించడాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూర్య సురేష్ ఖండించారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి జేఏసీ నాయకులు, ప్రజలు, రైతులు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కాంగ్రెస్ పాలనలోనే అర్హులైన రైతులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత సోనియాగాంధీకే దక్కుతుందన్నారు.

విద్యార్థులకు స్కూల్ యూనిఫాంల అందజేత

జక్రాన్‌పల్లి: బ్రాహ్మణ్‌పల్లి గ్రామంలో గల ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలను శనివారం సర్పంచ్ గాండ్ల భూమిక అందజేశారు. 40 మంది విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన యూనిఫాంలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఆపన్నహస్తం' నూతన కార్యవర్గం ఎన్నిక

బోధన్: అనాథ చిన్నారులకు, నిరుపేదలకు, వృద్ధులకు, వికలాంగులకు, యాచకులకు పాతదుస్తులు, పుస్తకాలు, వస్తువులను, నగదును అందించేందుకు స్థాపించిన స్వచ్ఛంద సంస్థ ఆపన్నహస్తం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. దాతలు అందించిన వస్తువులు, నగదును అభాగ్యులకు అందించేందుకు ఈ సంస్థ కృషి చేస్తుంది. సంస్థ అధ్యక్షుడు అశోక్‌కుమార్‌రోడే, కార్యదర్శిగా సనాపటేల్, ఉపాధ్యక్షుడిగా నారాయణ, కోశాధికారిగా శ్రీనివాస్, ప్రధాన సలహాదారులుగా న్యాయవాది దత్తాత్రికులకర్ణి, లక్ష్మణ్ రావుపటేల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రతి ఒక్కరూ ఆపన్నహస్తంలో భాగస్వాములు అయి తమవంతు సహాయ, సహకారాలు అందించాలని అధ్యక్షుడు అశోక్‌రోడే కోరారు.

ఇంటర్వ్యూ

ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు



బషీర్‌అహ్మద్, ఎస్సై, కోటగిరి

ఆంధ్రజ్యోతి: మండలంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్సై: మండలంలో పోతంగల్, సుంకిని గ్రామాల నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చింది. అక్రమ రవాణాను అరికట్టేందుకు రాత్రివేళ పెట్రోలింగ్ నిర్వహిస్తూ అరికడతాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో పేకాట విచ్చలవిడిగా కొనసాగుతోంది?

ఎస్సై: మండలంలో పేకాటను అరికట్టేందుకు ప్రత్యేక రకాల చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: వారాంతపు సంత రోజుల్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు?

ఎస్సై: కోటగిరి, పోతంగల్ గ్రామాలలో వారాంతపు సంత రోజుల్లో ఈ సమస్య నెలకొంది. ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

-కోటగిరి

లెన్స్ స్టోరీ

మూగ జీవాలను బలిగొంటున్న నిర్లక్ష్యం..



చెత్తచెదారాన్ని తింటున్న ఆవు

బోధన్‌టౌన్: బోధన్ పట్టణంలోని పలు ప్రాంతాలలో చెత్తను తొలగించడంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో చెత్తచెదారాలు, ప్లాస్టిక్ కవర్లు పేరుకుపోవడంతో మూగజీవాలు వాటిని తింటూ ప్లాస్టిక్ కవర్లు జీర్ణం కాక మృత్యువాత పడుతున్నాయి. అధికారులు స్పందించి పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

అభాసుపాలవుతున్న హరితహారం



ఎడపల్లి శివారులో వృథాగా పడి ఉన్న మొక్కలు ఇలా..

ఎడపల్లి: ప్రభుత్వం పచ్చదనమే లక్ష్యంగా కోట్ల రూపాయలు వెచ్చించి చేపట్టిన హరితహారంపథకం అబాసుపాలవుతోంది. గ్రామీణ ప్రాంతాలలో హరితహారంలో భాగంగా నాటించాల్సిన మొక్కలు నేటికి ఎక్కడికక్కడా కుప్పలు తెప్పలుగా దర్శనమిస్తున్నాయి. ఉన్నతస్థాయి జిల్లా, మండల అధికారుల ఒత్తిడి మేరకు నర్సరీలలో ఉన్న మొక్కలను ఎలాగైన ఖాళీ చేయాలన్న ఉద్దేశ్యంతో గ్రామీణ ప్రాంతాలకు తరలించిన మొక్కలలో కొన్నింటిని ఇష్టారాజ్యంగా నాటించగా మరి కొన్నింటిని ఎక్కడికక్కడే గోప్యంగా కుప్పలుతెప్పలుగా వదిలిపెట్టారు. ఇటీవలే ఎడపల్లి మండల కేంద్రంలో 9వ వార్డులో, గోవిందాపూర్ వాగు పక్కనే ఉన్న ఈద్గావద్ద నాటేందుకు తరలించిన మొక్కలను కుప్పలుగా వదిలేశారు. దీనికి తోడు అధికారులు కొంతమంది రైతుల పేరిట పంపిణీ చేసిన మొక్కలు ఇంకా నాటనే లేదు. జానకంపేట శివారులోని కంకర మిషన్ల వద్ద పంట పొలాల్లో ఓ రైతు తరలించిన మొక్కలు అలాగే ఉంచడంతో అవి ఎండిపోయే దశకు చేరుకున్నాయి. ఇప్పటికైనా అధికారులు నాటిన మొక్కలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



జన్నేపల్లి ఎస్‌ఎస్‌ఆర్ పాఠశాలలో రాధాకృష్ణుల వేషధారణతో అలరిస్తున్న చిన్నారులు

నవీపేట: మండలంలోని జన్నేపల్లి ఎస్‌ఎస్‌ఆర్ పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణతో అందరిని అలరించారు. ఎస్‌ఎస్ఆర్ విద్యాసంస్థల డైరెక్టర్ మారయ్యగౌడ్, కరస్పాండెంట్ హరితమారయ్యగౌడ్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లిటిల్‌ఫ్లవర్ పాఠశాలలో..

మండల కేంద్రంలోని లిటిల్‌ఫ్లవర్ పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చిన్నారులు కృష్ణుడి వేషధారణతో పలువురు చిన్నారులు ఉట్టిని పగులగొట్టి కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కరస్పాండెంట్ హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

కోదండరాం అరెస్టుకు నిరసనగా ఆందోళన



పోలీసు స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు

బోధన్: పొలిటికల్ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం అమరుల స్ఫూర్తి యాత్రను నిర్వహిస్తుంటే అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ వామపక్ష నాయకులు ఆందోళన చేపట్టారు. శనివారం అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. కామారెడ్డిలో స్ఫూర్తియాత్ర కొనసాగుతుంటే టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు దాడులకు పాల్పడటం సిగ్గు చేటన్నారు. నాయకులు రాఘవులు, బి. మల్లేష్, వరదయ్య, శ్రీనివాస్, శంకర్‌గౌడ్, గంగాధర్ పాల్గొన్నారు.

కోటగిరిలో..

కోటగిరి: రాష్ట్రంలో అరాచకపాలన కొనసాగుతుందని ఈ పాలనను ప్రజలు త్వరలోనే అంతంమొందించడ ఖాయమని బాన్సువాడ కాంగ్రెస్ నాయకుడు మల్యాద్రిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు బర్ల సాయిలు, సలీమొద్దీన్, వీరయ్య, తరుణ్, నాగ రాజుగౌడ్, సాయాగౌడ్, గంగాధర్, రాజు పాల్గొన్నారు.

రుద్రూరులో..

రుద్రూరు: మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతీ ఒక్కరికి నిరసన తెలిపే భావస్వేచ్ఛ ఉందని దానిని ప్రభుత్వం హరించాలని చూడటం సరికాదని జేఏసీ నాయకులు అన్నారు. జేఏసీ నాయకులు ఇందూరిచంద్రశేఖర్, ఉద్యోగ జేఏసీ నాయకులు శరత్‌కుమార్, విజయ్ కుమార్(విజ్జు), లలేందర్, సుధాకర్‌గౌడ్, మురళి, గంగాసాయిలు, నారాయణ, అశోక్‌కాంబ్లే, తోటశంకర్, తోటఅరుణ్, ఎములగజేందర్, తాటికొండరవి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వర్నిలో..

వర్ని: పొలిటికల్ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం అరెస్టును నిరసిస్తూ శనివారం వర్ని మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. వర్ని, రుద్రూరు ఎస్సైలు అంజయ్య, అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోలీసు బలగాలు మోహరించి వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన నాయకులు, కార్యకర్తలు పోలీసుస్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, టీఆర్‌ఎస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అరెస్టు అయిన వారిలో మల్యాద్రిరెడ్డితో పాటు కాంగ్రెస్, టీడీపీ, సీపీఎం, ప్రజా రాజ్యం పార్టీలకు చెందిన కిషోర్‌యాదవ్, పాండు, విఠల్, నన్నేసాబ్, రంజ్యానాయక్, మహ్మద్‌భారీ, నారెడ్ల గోవర్దన్, శంకర్, నారాగౌడ్, గంగాప్రసాద్, ప్రశాంత్, ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలున్నారు.

'దేశాభివృద్ధిలో యువతపాత్ర కీలకం'

బోధన్‌టౌన్: దేశాభివృద్ధిలో యువతపాత్ర కీలకమని అక్కినేని యువజన సంఘం అధ్యక్షుడు గంగాప్రసాద్‌అప్పా అన్నారు. పట్టణంలోని విద్యావికాస్ జూనియర్ కళాశాలలో శనివారం ప్రపంచ యువజన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు దేశప్రగతిలో యువతపాత్ర అనే అంశంపై విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ నసిరుద్దీన్, అధ్యాపకులు జాదవ్, ప్రశాంత్, గంగాధర్ పాల్గొన్నారు.

కల్లూర్ నాయీబ్రాహ్మణ కమిటీ ఎన్నిక



నూతన కమిటీని ఎన్నుకుంటున్న దృశ్యం

కోటగిరి: మండలంలోని కల్లూర్ గ్రామ నాయీబ్రాహ్మణ కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా ఓములు,కోశాధికారిగా లింగయ్య, ఉపాధ్యక్షుడిగా కాశీరాం, సంయుక్త కార్యదర్శిగా కిషన్, సలహాదారుడిగా బాలాజీలను, గౌరవ అధ్యక్షుడిగా రాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు గురునాథ్, కార్యదర్శి లక్ష్మణ్, నాయకులు లింగం, సాయిలు, హన్మాండ్లు, మోహన్, గోవింద్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన కేంద్ర ఆడిట్ కమిటీ బృందం



మొక్కలను పరిశీలిస్తున్న కేంద్ర ఆడిట్ బృందం

నవీపేట: మండలంలోని మోకన్‌పల్లిలో శనివారం సాయంత్రం ఉపాధిహామీ పనులను కేంద్ర ఆడిట్ బృందం సభ్యులైన ఎస్పీ శర్మ, ప్రహ్లాద్‌లాల్‌సింగ్‌లు పరిశీలించారు. ఉపాధి హామీ పనులలో భాగంగా కస్తూర్బా పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలను సభ్యులు పరిశీలించారు. జిల్లా ఉపాధిహామీ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్లు వినయ్‌కుమార్, రాధాకిషన్, పంచాయతీరాజ్ డీఈ గంగాధర్, ఏఈ శ్రావణ్‌కుమార్, ఏపీవో సునీత, ఉపాధిహామీ ఈసీ రియాతఖాన్, సీఏ గంగారాం, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

తట్టు, రూబెల్లా టీకాల పోస్టర్ల ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

రుద్రూరు: మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో తట్టు, రూబెల్లా వ్యాక్సిన్ వాల్ పోస్టర్లను డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విద్య ఆవిష్కరించారు. సర్పంచ్ చంద్రశేఖర్, సొసైటీ చైర్మన్ పత్తిరాముపాల్గొన్నారు.

బోధన్‌రూరల్: మండలంలోని బెల్లాల్ గ్రామంలో శనివారం లయన్స్‌క్లబ్ ఆఫ్ ఏకచక్ర, వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తట్టు, రూబెల్లా వ్యాధి వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించారు. ఉపసర్పంచ్ శ్రీనివాస్, హెల్త్‌సూపర్‌వైజర్ విజయ, ఏఎన్ఎం సరస్వతి, లయన్స్ ప్రతినిధులు ధామసయ్య పాల్గొన్నారు.

ఎడపల్లిలో...

ఎడపల్లి: మండలంలోని గురుకుల, కస్తూర్బా పాఠశాలలో శనివారం విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌పై లయన్స్‌క్లబ్ ప్రతినిధులు అవగాహన కల్పించారు. లయన్స్‌క్లబ్ ప్రతినిధులు న్యావనందిసుభాష్, ప్రతినిధులు సూర్యనారాయణ, మెర్సీ, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, గంగారెడ్డి పాల్గొన్నారు.

కోటగిరిలో..

కోటగిరి: మండల కేంద్రంలోని చావిడిలో శనివారం మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ స్వరూప మాట్లాడుతూ ఈ నెల17వ తేది నుండి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలన్నారు. ఏఎన్ఎంలు కుమారి, మంజుల, మాజీసర్పంచ్ బర్లగంగారాం, ఆశకార్యకర్తలు లలిత, గంగామణి, అనురాధ, స్వరూప, సుజాత, అనిత, సంగీత పాల్గొన్నారు.

శ్రావణ శనివారం ప్రత్యేక పూజలు



ఆలయంలో భక్తుల సందడి దృశ్యం

ఎడపల్లి: శ్రావణమాస శనివారాన్ని పురస్కరించుకుని మండలంలోని జానకంపేట లక్ష్మీనరసింహాస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. జిల్లా నలుమూలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో రవీందర్, సిబ్బంది రఘు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
నిజామాబాద్ అర్బన్
4
నిజామాబాద్ । ఆదివారం 13 ఆగస్టు 2017
నిజామాబాద్ దక్షిణం । నిజామాబాద్ ఉత్తరం

'ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలను వెంటనే చేపట్టాలి'

నిజామాబాద్ అర్బన్: చాలా కాలంగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులపై ప్రభుత్వం చొరవ చూపాలని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేష్, సత్యానంద్‌లు డిమాండ్ చేశారు. శనివారం నగరంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా ఉపాధ్యాయులు పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారని బదిలీలు లేక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాఠశాలల విద్యా వ్యవస్థ పర్యవేక్షణ లేక కుంటుపడుతుందన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు శకుంతల, జిల్లా నాయకులు రఘు, సాయన్న, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

కోదండరాంను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం

◆ టీడీపీ నగర అధ్యక్షుడు బాలకిషన్

సుభాష్‌నగర్: జేఏసీ చైర్మన్ కోదండరాంను అరెస్టు చేయడం విద్యార్థి నాయకులపై టీఆర్ఎస్ గూండాలు భౌతికదాడులు చేయడం పట్ల తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని టీడీపీ నగర అధ్యక్షుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమరవీరుల స్ఫూర్తి యాత్రను పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామిక చర్య అని అన్నారు. శాంతియుతంగా యాత్ర చేస్తున్న వారిపై లాఠీచార్జి చేసి అరెస్టు చేయడం టీఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతుందని ఎక్కడ తమ అక్రమాలు బయటపడుతాయోనని భయంతోనే యాత్రను అడ్డుకుంటుందని తెలిపారు. అన్ని అనుమతులతో ప్రజాస్వామ్యయుతంగా అమర వీరుల స్ఫూర్తియాత్రకు పూనుకున్న ప్రొఫెసర్ కోదండరాంను అరెస్టు చేయడం జేఏసీ నాయకులపై భౌతిక దాడులకు దిగడం సిగ్గుచేటన్నారు. ఈ దాడులకు పాల్పడిన టిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించిన, ఆందోళన చేసిన ప్రతీఒక్కరిని అణచాలనుకోవడం అరెస్టులు చేసి భయాందోళనకు గురిచేయడం అవివేకమని రాళ్ళుపడిన, రక్తాలు కారినా యాత్ర కొనసాగుతుందని అరాచక అరెస్టులకు భయపడే రోజులు పోయాయని జేఏసీ ఐక్య ఆందోళనతో టీఆర్ఎస్ గద్దె దిగే రోజులు దగ్గర పడ్డాయన్నారు.

నేడు వైదిక సత్సంగ భవన ప్రారంభోత్సవం



మాట్లాడుతున్న డాక్టర్ వినోద్‌కుమార్

పెద్దబజార్: కస్బాగల్లిలోని ఆర్యసమాజ్‌లో ఆదివారం ఉదయం 10గంటలకు పూర్ణాహుతి, నూతన వైదిక సత్సంగ భవన ప్రారంభోత్సవం జరుగుతుందని డాక్టర్ ముస్కే వినోద్‌కుమార్ గుప్త తెలిపారు. శనివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అందరు సుఖంగా ఉండాలని ఎవరు దుఖాన్ని పొందుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఆర్య ప్రతినిధి, ఠాకూర్ లక్ష్మణ్‌సింగ్, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త, నగర మేయర్ ఆకుల సుజాత, ప్రముఖ వ్యాపారవేత్త, బీజేపీ నాయకులు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త, ఏసీపీ ఆనంద్‌కుమార్, తదితరులు హజరవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరు ఆహ్వానితులై విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

నేడు సప్త వర్షేష్టి యాగం ముగింపు

నిజామాబాద్ కల్చరల్: వర్షాలు సమృద్ధిగా కురవాలని గత వారం రోజులుగా ఆర్య సమాజ్‌లో నిర్వహిస్తున్న సప్త వర్షేష్టి యాగం ఆదివారంతో ముగియనున్నట్లు అధ్యక్షుడు ధనాలకోటి వెంకట్‌నర్సయ్య తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

..ఒకటో జోన్ కార్యవర్గ సమావేశం

పెద్దబజార్: నామ్‌దేవ్‌వాడలోని వ్యాస్‌భవన్‌లో ఆదివారం ఉదయం 10.30గంటలకు కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఒకటో జోన్ అధ్యక్షుడు గంగోనే గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి జిల్లా రాష్ట్ర, జాతీయ నాయకులతో పాటు నగర బూత్ అధ్యక్ష, కార్యదర్శులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఒకటో జోన్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

17వ రోజుకు చేరిన మధ్యాహ్న భోజన ఏజెన్సీల దీక్షలు

నిజామాబాద్ అర్బన్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల రిలే దీక్షలు శనివారం 17వ రోజుకు చేరాయి. 17వ రోజు దీక్షకు ఎంబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దండి వెంకట్ మద్దతు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షలు న్యాయమైనవేనని వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సిద్ధిరాములు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నాయకులు ఎర్రన్న, లక్ష్మణ్, భారతి, తదితరులు పాల్గొన్నారు.



భవ్య స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు



నవ్యభారతి గ్లోబల్ స్కూల్‌లో ..



ఎస్ఎస్ఆర్ డిస్కవరీ పాఠశాలలో..

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నిజామాబాద్ అర్బన్: కృష్ణాష్టమి పండుగను పురస్కరించుకొని నగరంలోని పలు పాఠశాలల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల ఆవరణలో అందంగా అలంకరించి ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకృష్ణుడు, గోపిక, సత్యబామ, రుక్మిణి వేషదారణలో విద్యార్థులు అలరించారు.

ఎస్ఎస్ఆర్ డిస్కవరీలో..

నగర శివారులోని ఎస్ఎస్ఆర్ డిస్కవరీ అకాడమీలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నికృష్ణుడు, గోపికల వేషదారణలో చిన్నారులు ముస్తాబై వచ్చారు. పాఠశాల ఆవరణలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలతో పాటు శ్రీకృష్ణుడి జీవిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు డాక్టర్ మారయ్యగౌడ్, కరస్పాండెంట్ హరిత గౌడ్, ప్రిన్సిపాల్ భాస్కర్ పాల్గొన్నారు.

నవ్యభారతిలో..

నగర శివారులోని నవ్యభారతి గ్లోబల్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. కృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులు కృష్ణుడి వేషదారణలో బాలురు, గోపికల వేషాదారణలో బాలికలు చక్కగా అలంకరించుకొని వచ్చారు. గోపికలంతా శ్రీకృష్ణుడి చుట్టూచేరి కోలాటం ఆడుతూ ఉట్టి పగలగొట్టే సన్నివేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీదేవి, ప్రిన్సిపాల్ కె.సంతోష్‌కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సేయింట్ జేవీయర్స్ పాఠశాలలో..

నగరంలోని వర్నిరోడ్‌లోగల సేయింట్ జేవీయర్స్ పాఠశాలలో కృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణ జయంతిని ఘనంగా నిర్వహించారు. చిన్ని కృష్ణుడి వేషధారణలో, గోపికల వేషదారణలో విద్యార్థులు వచ్చారు. మన పండుగల సంస్కృతి సంప్రదాయాలను వివరించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పాఠశాల చైర్మన్ నర్సింగ్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లత పాల్గొన్నారు.

భవ్య స్కూల్‌లో..

నగరంలోని సుభాష్‌నగర్‌లోగల భవ్య పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషదారణలో ముస్తాబై వచ్చారు. విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించారు. శ్రీకృష్ణుడి జీవిత విశేషా లను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కవితా జయసింహాగౌడ్, ప్రిన్సిపాల్ బెనర్జీ, తదితరులు పాల్గొన్నారు.

రెనెన్సీ స్కూల్‌లో..

నగరంలోని వీక్లీమార్కెట్‌లోగల రెనెన్సీ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. పాఠశాలలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహకులు రాహుల్ బాబు, విజయకుమారి పాల్గొన్నారు.

బ్లూమింగ్ బర్డ్స్‌లో..

నగరంలోని బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యశోద శ్రీకృష్ణుడికి వెన్నముద్దలు తినిపించే సన్నివేషాలను పిల్లలు అభినయించారు. ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రసన్నకుమారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్‌లో..

నగరంలోని ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేశారు. ఈ సందర్భంగా కోలాటం ఆడారు. వివిధ పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జోనల్ ఇన్‌చార్జి భగవాన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అనిల్ పాల్గొన్నారు.

చైతన్య పబ్లిక్ స్కూల్‌లో..

నిజామాబాద్ కల్చరల్: కృష్ణాష్టమిని పురస్కరించుకుని నగరంలోని వర్ని రోడ్‌లో గల చైతన్య పబ్లిక్ స్కూల్‌లో కృష్ణష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకలను కరస్పాండెంట్ యోజనరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఇతిహాసాలపై, పండగల విశిష్టతను తెలియజేయడంకోసం ప్రతీ యేటా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. చిన్నారులు కృష్ణుని వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'చిన్ననాటి నుంచే సంస్కృతీ సంప్రదాయాలను అలవర్చాలి'

నిజామాబాద్ కల్చరల్: చిన్ననాటి నుంచే పిల్లలకు సంస్కృతి సంప్రదాయాన్ని అలవర్చాలని ప్రముఖ చరిత్ర పరిశోధకుడు కందకుర్తి ఆనంద్ అన్నారు. శనివారం కిడ్స్ క్యూట్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బాలక్రిష్ణ వేషధారణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో అనంతమైన జ్ఞానం ఉంటుందని దానిని సరైన దారిలో మలచడం పెద్దలపై బాధ్యత ఉంటుందన్నారు. పెద్దవారు పిల్లలకు చిన్ననాటి నుంచే మన ఇతిహాసాలను, సంస్కృతిని, పండుగలను తప్పనిసరిగా తెలియజేసి వేడుకల్లో పాలు పంచుకునేలా చూడాలన్నారు. చిన్నారులు బాలక్రిష్ణ వేషధారణతో ఆ ప్రాంతమంతా గోకులంగా మార్చారు. పోటిల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గంట్యాల ప్రసాద్, శంకర్, పెండం కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.



కిడ్స్ క్యూట్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

సంస్కార భారతి ఆధ్వర్యంలో బాలగోకులం

● విద్యార్థులకు బాలక్రిష్ణుడి వేషధారణ పోటీలు

నిజామాబాద్ కల్చరల్: కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 14న సంస్కార భారతి ఆధ్వర్యంలో బాలగోకులంను నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి గంట్యాల ప్రసాద్ తెలిపారు. శనివారం సంస్థ కార్యాలయంలో బాలగోకులం కరపత్రాన్ని సంస్కార భారతి ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతియేటా బాలగోకులం నిర్వహిస్తూ విద్యార్థులకు బాలక్రిష్ణుని వేషధారణ పోటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం కూడా ఈ పోటీలను నగరంలోని మార్కండేయ మందిర్‌లో సోమవారం సాయంత్రం 4గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు పల్లె గంగారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు అమృతపుర్ గంగాధర్ అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్క చిన్ని కృష్ణుడికి ధృవ పత్రాన్ని అందజేస్తామన్నారు. 5 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాలలోపు బాలబాలికలు అర్హులన్నారు. పోటీల్లో పాల్గొనే వారు తమ పేర్లను సంస్థ కార్యాలయంలో నేరుగా వచ్చిగాని, 94403 56306 నెంబర్ ద్వారా గాని నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కందకుర్తి ఆనంద్, శంకర్, కార్తిక్, రఘు, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం